| విషయము. | | పుట. |
|---|---|---|
| రాముఁడు శోకమున విలపించుట | ... | 899 |
| రాముఁడు లక్ష్మణునిరాకకుం గారణ మడుగుట, లక్ష్మణుఁ డాసంగతి రామునకుం జెప్పుట | | 901 |
| పర్ణశాలయందు సీతం గానక రాముఁడు దుఃఖించుట | ... | 904 |
| రాముఁడు విలపింప లక్ష్మణుఁ డోదార్చుట | ... | 909 |
| రాముఁడు సీతనుగూర్చి మరల విలపించుట | ... | 912 |
| రాముఁడు మరల విలపించుట | ... | 914 |
| రామలక్ష్మణులు వెదకుచుఁ ద్రోవలోఁ గనఁబడినగుఱుతులచే సీత కొనిపోఁబడెనని యెఱుంగుట | | 916 |
| లక్ష్మణుఁడు రామచంద్రు నాశ్వాసించుట | ... | 923 |
| లక్ష్మణుఁడు రామునకుఁ గర్తవ్యముఁ దెలుపుట | ... | 925 |
| రాముఁడు జటాయువుం గని శోకించుట | ... | 927 |
| జటాయువునకు రాముం డగ్నిసంస్కారాదులను జేయుట | ... | 930 |
| అయోముఖిని విరూపనుగాఁ జేయుట | ... | 934 |
| కబంధదర్శనము | ... | 937 |
| రామలక్ష్మణులు కబంధునిహస్తములను ఖండించుట | ... | 939 |
| కబంధుని పూర్వవృత్తాంతము | ... | 941 |
| కబంధుఁడు నిజరూపమునొంది తగినమిత్త్రుని రామునకుఁ దెల్పుట | ... | 945 |
| కబంధుఁడు రామునకుఁ ద్రోవఁజూపిపోవుట | ... | 948 |
| రామలక్ష్మణులు శబరిని జూడఁబోవుట | ... | 953 |
| రామలక్ష్మణులు పంపాసరస్సునకుం బోవుట | ... | 957 |


## కిష్కింధాకాండము.


| | | |
|---|---|---|
| పంపాసరోవర్ణనము | ... | 961 |
| రామలక్ష్మణులకడకు హనుమంతుని సుగ్రీవుఁడు పంపుట | ... | 974 |
| రామలక్ష్మణులతో హనుమంతుఁడు సంభాషించుట | ... | 977 |
| లక్ష్మణుఁడు తమవృత్తాంతమును హనుమంతుతోఁ జెప్పుట | ... | 981 |
| రామసుగ్రీవసమాగమము | ... | 985 |
| రామునికార్యము నెఱవేర్చెద నని సుగ్రీవుఁడు ప్రతిజ్ఞచేయుట | ... | 988 |
| సుగ్రీవుఁడు సీతయాభరణములఁ జూపుట | ... | 989 |
| రాముఁడు వాలిని జంపెద నని సుగ్రీవునితోఁ బల్కుట | ... | 991 |
| సుగ్రీవుఁడు రామునితోఁ దనవృత్తాంతమును జెప్పుట | ... | 993 |
| వాలి తనకుఁ జేసినయపకారము రామునితో సుగ్రీవుఁడు చెప్పుట | ... | 998 |
| సుగ్రీవుఁడు వేఁడుకొన్నను వాలి యతని నిగ్రహించుట | ... | 1000 |
| సుగ్రీవుఁడు వాలిపరాక్రమమును రామున కెఱింగించుట | ... | 1004 |
| రాముఁడు సప్తసాలముల ఛేదించుట | ... | 1013 |
| వాలిసుగ్రీవుల మొదటియుద్ధము | ... | 1014 |

| విషయము. | | పుట. |
|---|---|---|
| ద్వితీయయుద్ధమునకై రామాదులు కిష్కింధ కరుగుట | ... | 1016 |
| రాముఁడు సుగ్రీవుని భయము పోవునట్లు పల్కుట | ... | 1019 |
| వాలి యుద్ధమునకుఁ బోవఁ బ్రయత్నింపఁ దార హితము చెప్పుట | ... | 1022 |
| వాలి తారకు సమాధానముచెప్పి యుద్ధమునకు బయలువెడలుట | ... | 1025 |
| వాలి సుగ్రీవుల రెండవసంగరము | ... | 1026 |
| వాలి రాముని దూఱుట | ... | 1029 |
| వాలిప్రశ్నములకు రాముఁడు తగిన యుత్తర మిచ్చుట | ... | 1035 |
| వాలి మృతుం డగుట, తార వాలికడకు వచ్చుట | ... | 1043 |
| తార విలపించుట | ... | 1047 |
| హనుమంతుఁడు తార నోదార్చుట | ... | 1050 |
| వాలి తెలివినొంది కర్తవ్యముఁ దెలుపుట | ... | 1052 |
| వాలి పరలోకమున కేగుట | ... | 1054 |
| వాలి మృతిం గని తార విలపించుట | ... | 1055 |
| దుఃఖితుఁ డగుసుగ్రీవుని రాముఁ డాశ్వాసించుట | ... | 1059 |
| వాలికి సంస్కారము చేయుట | ... | 1065 |
| సుగ్రీవపట్టాభిషేకమహోత్సవము | ... | 1071 |
| రామలక్ష్మణులు గుహయందు నివాసము చేయుట | ... | 1075 |
| రాముఁడు వర్షర్తువును వర్ణించుట | ... | 1080 |
| రామకార్యము చేయఁదగునని హనుమ సుగ్రీవునకుఁ జెప్పుట | ... | 1089 |
| శరదృతుసమాగమము - రాముఁడు సుగ్రీవునిపై నాగ్రహించుట | ... | 1093 |
| లక్ష్మణుఁడు కోపముతో వచ్చుచున్నాఁడని యంగదుఁడు సుగ్రీవునకుం దెల్పుట | ... | 1102 |
| హనుమ సుగ్రీవునకు హితము చెప్పుట | ... | 11[illegible] |
| అంతఃపురమున లక్ష్మణుని దార ప్రసన్నునిఁ జేయుట | ... | 1110 |
| లక్ష్మణుఁడు సుగ్రీవునకు రామునానతి నెఱింగించుట | ... | 1117 |
| తార లక్ష్మణు నూఱడించుట | ... | 1119 |
| లక్ష్మణుఁడు సుగ్రీవునితో సరసముగ మాటలాడుట | ... | 1122 |
| సుగ్రీవుఁడు వానరుల రావించుట | ... | 1124 |
| లక్ష్మణసుగ్రీవులు రామునొద్దకుఁ బోవుట | ... | 1127 |
| వానరసైన్యములు గూడుట | ... | 1130 |
| సుగ్రీవుఁడు సీతను వెదకుటకై వినతుని దూర్పునకుం బంపుట | ... | 1133 |
| దక్షిణదిశకు హనుమదాదులఁ బంపుట | ... | 1141 |
| సుషేణాదులఁ బడమరకుం బంపుట | ... | 1145 |
| శతబలి మొదలగువానరుల నుత్తరమునకుఁ బంపుట | ... | 1151 |
| రాముఁడు హనుమంతున కంగుళీయక మొసఁగుట | ... | 1157 |
| వానరసేనాసన్నాహము | ... | 1159 |

విషయము. పుట.

సుగ్రీవుఁడు భూమండలజ్ఞానము తనకుఁ గల్గినరీతి రామునితోఁ జెప్పుట ... 1160
హనుమదాదులు తప్పఁ దక్కినకపులెల్లను గిష్కింధకు వచ్చుట ... 1163
హనుమదాదులు దక్షిణమున సీతను వెదకుట ... 1164
హనుమంతుఁడు పెక్కుచోట్ల వెదకుట ... 1166
హనుమదాదులు స్వయంప్రభను జూచుట ... 1168
ఋక్షబిలవృత్తాంతము స్వయంప్రభ వానరులకుం దెల్పుట ... 1171
స్వయంప్రభకు హనుమ తమవచ్చినకార్యమును దెలుపుట ... 1173
వానరుల స్వయంప్రభ తనగుహను వెడలించుట ... 1175
హనుమంతుఁ డంగదుని యభిప్రాయమును దూలనాడుట ... 1178
అంగదాదులు ప్రాయోపవేశము చేయుట ... 1181
సంపాతి వచ్చుట, వానరుల కలవరము ... 1184
సంపాతి వానరులతో మాటలాడుట ... 1186
సంపాతి సీత యున్నచోటు వానరులకుం దెల్పుట ... 1188
సంపాతి జాంబవంతునితో సీతవార్తను దా నెఱింగినవిధముఁ జెప్పుట ... 1191
సంపాతి తనవృత్తాంతమును వానరులకుం జెప్పుట ... 1194
సంపాతి తనవృత్తాంతమును నిశాకరమునికిఁ జెప్పుట ... 1196
నిశాకరముని సంపాతికి ఱెక్కలు వచ్చురీతిని నెఱింగించుట ... 1198
సంపాతి పక్షములు రాఁగా వానరులకుఁ గర్తవ్యముఁ జెప్పిపోవుట ... 1199
వానరులు సముద్రముచెంత కరుగుట ... 1201
కోఁతులు తమతమసామర్థ్యంబులఁ జెప్పుట ... 1201
జాంబవంతుఁడు లంక కరుగ హనుమంతునిఁ బ్రోత్సాహపఱచుట ... 1207
హనుమంతుఁడు వానరుల కుత్సాహమును గల్పించి సముద్రము దాఁటఁ బూనుట ... 1210

## సుందరకాండము.

హనుమంతుఁడు సముద్రమును లంఘించుట ... 1
హనుమంతుఁడు సూక్ష్మాకృతి లంకాసమీపమున కరుగుట ... 21
లంకాధిదేవతను జయించి హనుమ లంకలోఁ బ్రవేశింప ననుమతిని బొందుట ... 27
హనుమ లంకలోనికిం బోయి వెదకుట ... 32
హనుమంతుఁడు వెన్నెలలో సీతను వెదకి కానక దుఃఖించుట ... 35
హనుమ రావణుఁడున్న సౌధమును బరీక్షించుట ... 40
హనుమ పుష్పకవిమానమును గాంచుట ... 44
హనుమ విమానముం గాంచి పొగడుట ... 46
పుష్పకవిమానవర్ణనము ... 48
అంతఃపురకాంతలం జూచి మందోదరిని సీత యని హనుమ ప్రమోదంబు నొందుట ... 58
మందోదరిని సీత గాదని హనుమ నిశ్చయించి పానభూమియందు వెదకుట ... 64

| విషయము. | | పుట. |
|---|---|---|
| సీతఁ గానక హనుమంతుఁడు విచారించి మరల నంతఃపురమున వెదకుట | ... | 69 |
| హనుమంతుఁ డశోక ప్రాకారము నెక్కి బహువిధంబులఁ జింతించుట | ... | 71 |
| హనుమంతుఁ డశోకవనమును జొచ్చుట | ... | 79 |
| హనుమంతుఁడు జానకిని సందర్శించుట | ... | 84 |
| హనుమంతుఁడు సీతదుర్దశకుఁ జింతించుట | ... | 91 |
| హనుమంతుఁడు కావలియున్న రాక్షసాంగనలం జూచుట | ... | 95 |
| రావణుం డశోకవనమునకు వచ్చుట | ... | 98 |
| సీత రావణుఁ జూచి భయపడుట | ... | 101 |
| రావణుఁడు సీతను బ్రార్థించుట | ... | 104 |
| సీత రావణుమాటలకుఁ దగినరీతి నుత్తర మిచ్చుట | ... | 108 |
| సీతారావణులు పరస్పరము కఠినముగ సంభాషించుట | ... | 113 |
| సీతను రాక్షసస్త్రీలు బెదరించుట | ... | 118 |
| రాక్షసాంగనలు బాధింప సీత రోదనము చేయుట | ... | 120 |
| సీత మిక్కిలి విలపించుట | ... | 125 |
| సీత చావ నిశ్చయించుట | ... | 127 |
| త్రిజట తనస్వప్నవృత్తాంతము రాక్షసస్త్రీలకుం జెప్పుట | ... | 133 |
| సీత మిక్కిలి చింతించుట, శుభనిమిత్తములు తోఁచుట | ... | 138 |
| సీతకు శుభశకునములు తోఁచుట | ... | 141 |
| హనుమంతుఁడు మొదట రాముని గీర్తింప నిశ్చయించుకొనుట | ... | 142 |
| హనుమంతుఁడు సీతకుమాత్రమే వినఁబడునట్లు రామువార్తఁ దెలుప సీత తలయెత్తి యాతనిం గనుట | ... | 146 |
| సీత హనుమదుక్తుల విని భ్రమించుట | ... | 148 |
| హనుమంతుఁడు సీతవృత్తాంత మడుగుట | ... | 150 |
| సీత హనుమంతుని నమ్ముటకై రామునిగుణములు చెప్పుమనుట | ... | 153 |
| హనుమంతుఁడు రామునిలక్షణములఁ జెప్పి సీతను నమ్మించుట | ... | 157 |
| హనుమంతుఁడు సీతకు రామాంగుళీయకము నిచ్చుట | ... | 169 |
| సీత హనుమతోఁ దనకున్నగడువు చెప్పుట | ... | 176 |
| హనుమంతుఁ డానవాలిమ్మనఁగా సీత కాకాసురవృత్తాంతమును దెల్పి చూడామణి నిచ్చుట. | | 182 |
| సీతప్రశ్నములకు హనుమంతుఁడు తగినయుత్తర మిచ్చుట | ... | 190 |
| సీత యింక నొకగురుతు రామునకుం జెప్పి పంపుట, హనుమ మీఁదికార్యము నాలోచించుట | . | 195 |
| హనుమంతుఁ డశోకవనభంగ మొనర్చుట | ... | 197 |
| వనభంగవార్త విని రావణుఁడు సేనలఁ బంపుట | ... | 200 |
| హనుమంతుఁడు చైత్యప్రాసాదమందున్న రక్కసులం ద్రుంచుట | ... | 204 |
| ప్రహస్తపుత్త్రుఁడు జంబుమాలి హనుమంతునిచేఁ దెగుట | ... | 207 |
| మంత్రిపుత్త్రసప్తకము హతమగుట | ... | 209 |

| విషయము. | | పుట. |
|---|---|---|
| విరూపాక్షుఁడు లోనగు సేనాపతులు హనుమంతునిచేఁ దెగుట | ... | 210 |
| హనుమంతుఁ డక్షకుమారుని బొలియించుట | ... | 214 |
| రావణుం డాంజనేయుమీఁదికి నింద్రజిత్తుం బంపుట | ... | 219 |
| బ్రహ్మాస్త్రమున హనుమ బంధింపఁబడుట | ... | 224 |
| హనుమంతుఁడు రావణుని తేజోవిశేషములఁ జూచి మెచ్చుకొనుట | ... | 227 |
| హనుమ ద్రావణులసంభాషణము | ... | 229 |
| హనుమంతుఁడు రావణునకుఁ గర్తవ్య ముపదేశించుట | ... | 231 |
| దూత యవధ్యుఁడని విభీషణుఁడు రావణునకు హితము చెప్పుట | ... | 237 |
| రాక్షసులు హనుమంతునితోఁకను గాల్చుట | ... | 240 |
| లంకాదహనము | ... | 244 |
| హనుమంతుఁడు సీతసెలవొంది పయనమున కభిముఖుఁ డగుట | ... | 249 |
| హనుమంతుఁడు సీతయనుమతిం గైకొని పయనము చేయుఁబూనుట | ... | 253 |
| హనుమంతుఁడు సముద్రము దాఁటి జాంబవదాదులను గనుఁగొనుట | ... | 256 |
| అంగదాదులతో హనుమ లంకావృత్తాంతమును దెల్పుట | ... | 261 |
| హనుమంతుఁడు స్వబలాదులఁ గొంచెము చెప్పుట | ... | 275 |
| అంగదాదులు సీతను దెత్తుమన జాంబవంతుఁడు వలదనుట | ... | 278 |
| హనుమదాదులు కిష్కింధకుఁ బోవుచు మధువనమునఁ దేనెఁ ద్రావ దధిముఖుఁ డాక్షేపించుట | ... | 279 |
| దధిముఖుఁడు వానరబాధితుఁడై సుగ్రీవునికడకుఁ బోవుట | ... | 281 |
| దధిముఖుఁడు వనభంగము చెప్పఁగా సుగ్రీవుఁ డతని నాశ్వాసించి వారలఁ దోడ్కొని రమ్మని పంపుట | ... | 285 |
| అంగదాదులు కిష్కింధకు వచ్చుట, హనుమ కాంచితిని సీతనని రామునితో చెప్పుట | ... | 287 |
| సీతావృత్తాంతమును జెప్పి హనుమంతుఁడు రామునకుఁ జూడామణి నొసంగుట | ... | 291 |
| రాముఁడు చూడామణిం గాంచి సీతవృత్తాంతమంతయు వినఁగోరుట | ... | 294 |
| హనుమంతుఁడు రామునకు సీతపలుకులు చక్కఁగా వినిపించుట | ... | 296 |
| హనుమంతుఁడు సీతను గుఱించిన వాక్యముల మఱికొన్నిటిని రామునకుం దెల్పుట | ... | 300 |


---

ఆ. మంచుగురియుచున్న ♦ దించుక సందులేనట్లు చలియు హెచ్చ ♦ నములమారు
తాళి వీచుచున్న ♦ యడవులలో నున్న,వారు చలికిఁ జివికి ♦ బయటరాక. ౧౦౫

ఆ. ఎచట నున్నవార ♦ లచటనే యుందురు, గాన శూన్యములయి ♦ కానలెల్లఁ
గానఁబడెను, సందుఁ ♦ గాపురమున్నట్టి, జనులు తుహినబాధఁ ♦ గనెడువారు.

సీ. బయల నీరాత్రులఁ ♦ బండియుండరు జనుల్ పుష్యతారక గల♦పున్నమ యిటఁ
బ్రప్రధానము సుమ్ము ♦ ప్రాలేయమున రాత్రికాలము బూడిదఁ ♦ గప్పినట్టి
వన్నెఁ జెలంగును; ♦ వాయువుల్ శైత్యముగా వీచుచున్న వి♦శాలమందు
జాములు పొడవులై ♦ సాగుచున్నవి; చంద్రునకుఁగలయట్టి సౌం♦దర్యమెల్ల

ఆ. భాస్కరునకుఁ జిక్కెఁ ♦ బరమహిమావృత,మగుచు నెట్టఁబాటి ♦ యాత్మబింబ
ముండుటఁ దలంప ♦ నొగిని నిశ్వాసాంధ,మైన యద్దమట్టు ♦ లలరఁడు శశి.

చ. హిమమునఁ గప్పఁగాఁ బడిన♦దే యగుటం దలపోయఁ జంద్రికా
సుమహితపూర్ణిమానిశయు ♦ శోభిలకున్నది కాన నిద్ది య
ర్యముని మరీచులం గనలి ♦ యూరయ నల్లఁదనంబుఁ గన్నయీ
తుమసుతవోలెఁ గన్పడెడిఁ ♦ గాని యొకింతయుఁ గ్రాల దిత్తఱిన్. ౧౪ 415

సీ. పడమటిగాలి స్వ♦భావంబుచేత నే
చల్లఁగాఁ దనరు నీ♦సమయమందుఁ
దుహినశీకరములఁ ♦ దోఁగుట నీప్రభా
తమునందు ద్విగుణశై♦త్యమున మించి
పొలయుచున్నది; యడ♦వులు బాష్పసంఛన్న
ములయి గోధుమలు య♦వలు సమృద్ధిఁ
దనరఁగాఁ గ్రౌంచప♦క్షినికరములు నార
సములను గూయ భా♦స్కరుఁడు తూర్పు

ఆ. పర్వతమును జేరు♦పట్టున సొంపుగఁ, గానఁబడెడుఁ; జక్కఁ♦గా ఫలించి
స్వర్ణకాంతి మించి ♦ సంపూర్ణతండుల,ములను గూడి యగ్ర♦ములును వెలయ.

క. వరిపైరులు ఖర్జూరకు, జరమ్యకుసుమప్రభలకు ♦ సామ్యము గనుచున్
బరువున వంగుచు నెంతయు, నరుదుగఁ గన్పట్టుచున్న ♦ వార్యమహేంద్రా.

క. అతిశీతలతుహినకణ, ప్రతతియుతంబయి మయూఖ♦వార మలరఁ దీ
ప్తితమాని యెంతకు నిశా,పతివలెఁ జల్లఁగనె తోఁచు ♦ భానుఁడు కంటే. 418

సీ అగ్రాహ్యరూపమై ♦ యాతపము దినపూర్వాహ్ణమునందొప్పి ♦ యంగమునకు
హాయిగా మధ్యాహ్న♦మందుండి యించుక యెట్టఁగాఁ దెల్లఁగా♦ నెసఁగిధరణిఁ
గనఁబడుచున్నది ♦ కాననంబులనేల ప్రాలేయసీకరశా♦ద్వలయుతంబు
నయి లేఁతయంచుపై ♦ వ్యాపింప వెలయుచునున్నది, వనగజ♦ముగుతృషార్త

ఆ మగుచు మిగులశీత♦ముగ నున్న తెలినీటి
మెలపుమీఱఁ దాఁకి ♦ మిగులఁ జల్లఁ

నదమలాచార యగు రాము♦సతి హారింపఁ
దలఁచుచుండుటఁ జూడఁగా ♦ [1]దనుజవత్స!. ౪౩ 1270

ఉ. జ్వాలలమించు ఘోరశిఖి♦వస్త్రములో నిమిడించుకొంచుఁ బోఁ
జాలనె యన్నయట్లిదియు; ♦ సాధ్యముగాదు దురాశయా! కడుఁ
శ్రీలఁ జెలంగు రాముసతిఁ ♦ జెందఁగ నెంతు పయోముఖంబుగాఁ
గ్రాలెడు శూలధారపయిఁ ♦ గాల్డిడిపోవఁ దలంచినట్లె సూ. ౪౪ 1271

క. ననిసింహజంబుకములకు, వననిధికిఁ జెలమ కట్లె ♦ వరమగు మద్యం
బునకు మఱి కడుగునీళ్లకుఁ, గన నెంతటి యంతరంబు ♦ కలదో దనుజా. ౪౫

ఆ. అంత తారతమ్య ♦ మా రామునకు నీకుఁ, గలదు సీసమునకుఁ ♦ గనకమునకుఁ
జందనమునకట్లె ♦ జలపంకమున కేనుఁ, గునకుఁ బిల్లికరయఁ ♦ దనరువాసి.

క. కలదంతతారతమ్యము, జలజాప్తకులుం డనంగఁ ♦ జను రామునకున్
గలుషాత్ముఁడవగు నీకున్;, బలుమాట లిఁకేల దుష్ట♦వర్తన! నీతోన్. ౪౬

సీ. వాయసంబునకును ♦ వైనతేయునకును నీరుకాకికిని మ♦యూరమునకు
గ్రద్దకు హంసకుఁ ♦ గలభేద మెంతయో యంతభేదము నీకు ♦ నవనిపతికిఁ
గలదు; దేవేంద్రుని♦వలెనొప్పు మహిమ చేవఱలు రాముఁడు ధను♦ర్బాణములను
గరమునఁ దాల్చి యు♦గ్రముగ నుండఁగ నన్ను నపహరించినను బి♦య్యపుశకలము

ఆ. గా భ్రమించి యీఁగ ♦ కడఁగి వజ్రము మ్రింగ
నదియు దానికుక్షి ♦ నఱుగనట్లు
నేను నీవశంబు ♦ గాను జావే నీకుఁ
గలుగఁ జేయుదానఁ ♦ గలుషధిషణ!. ౪౮ 1275

చ. అని పరిశుద్ధభావయగు ♦ నాజనకాత్మజ పల్కి భీతిచే
ననిలునిచేఁ గదల్పఁబడి♦నట్టి యరంటినిబోలి యెంతయుం
దనువువడంకఁ దోఁపనివి♦ధంబున నుండెను ధీరయయ్యు; న
ద్దనుజుఁడు మృత్యుతుల్యమగు ♦ దర్పమునం బొలుపొందుఁ గావునన్. ౪౯

క. జనకజ భీతి నడంకెడు, నని యెఱిఁగి మహాభయంబు ♦ నామెకుఁ గల్గిం
పను బూని స్వకులమును బల,మును బేరు స్వకృత్యములను♦బూనె వచింపన్.

నలువదియేడవ సర్గము సంపూర్ణము.

---

## ౪౮ - వ సర్గము.

రావణుఁడు సీతకు నిజరూపమును గనఁబఱచుట : సీత దూషించుట.

చ. జనకజ యిట్లు చెప్పఁగ ని♦శాచరుఁ డెంతయు నాగ్రహించి యొ
య్యన భ్రుకుటిన్ లలాటమున ♦ నప్డు పొసంగఁగఁ గ్రూరవాక్కులన్

[1] దనుజవత్స=ఇది రావణుని సీత లెక్కపెట్టలేదనుభావమును దెలుపునని ప్రయోగింపఁబడినది.

విను వరవర్ణినీ! యలకు♦బేరునకుఁ సహజుండ నేను మా
జననులు విశ్రవస్సుతులు ♦ శౌర్యము మీఱెడునాకు నెంతయుఁ. ౧౪ 1278

తే. తలలు పది యొప్పు నాకు నఁ ♦ బిలుచువారు
రావణుండని నీకు భ♦ద్రమగుఁ గాక;
మృత్యువును గాంచి జనులెల్ల ♦ మిగుల భీతిఁ
బాఱునట్లు ననుంగాంచి ♦ వడఁకుచుఁ గడు. ౨౪ 1279

క. సురగంధర్వపిశాచో,త్కరములు గరుడోరగులును ♦ గడుభయ మడరఁ
బరుగెత్తుచుంద్రు; మున్నొక, తరుణంబున నాకు సవతి♦తల్లి సుతునకుఁ. 3

ఆ. కారణాంతరమునఁ ♦ గల్గెను యుద్ధము, త్తఱిని గోపమడరఁ ♦ నతిమినాఁడ
నతని; నంత భీతి ♦ నాకుబేరుం డార్త్రి, సకలభాగ్యములను ♦ సరగ వదలి. ౪౪

చ. తనపురమైన లంక, వని♦తామణిరో! విడనాడి వెండికొం
డను శివవాసమంచు నచ♦టఁ భయమేమియు లేదటంచు న
ప్పనుగిరి నున్నవాఁడు; విను ♦ విశ్రుతలోచన! యిప్డు నేను దే
నిని దమినెక్కి స్వేచ్ఛమెయి ♦ నింగి సదా చరియించువాఁడనో. ౫౪ 1282

తే. కామగమనంబు శుభదంబు ♦ కమ్రతరము
నైన యాపుష్పకవిమాన ♦ మతని నేను
వీర్యమున గెల్చి పడసితి; ♦ విబుధు లింద్రుఁ
డాగ్రహముఁ బూనియున్న నా♦యాననములు. ౬౪ 1288

చ. కనుఁగొని నంతనే భయము ♦ కాఱియపెట్టఁగఁ బాఱిపోదు; రో
జనకజ! నేవసించు క్షితి ♦ శంకితుఁడై పవనుండు వీచు మె
ల్లన రవి తీవ్రరశ్ములఁ జె♦లంగియు శీతకరంబులఁ నిగు
డ్చును భయమొంది నే నిలుచు♦చోటుల నేఁ జరియించుతావులఁ. ౭ 1284

సీ. తరువులు స్వీయపత్రంబులఁ గదలక యుండఁగాఁ జేసి తా♦రుండుఁ జుమ్ము
నదులు నిశ్చలజీవ♦నములయి యుండును సంభ్రమంబునకుఁ బార ♦ సదృశమైన
యాత్రికూటాద్రిపై ♦ నతిభయంకరదనుజాళి పూర్ణంబయి ♦ యమరు లంక
యను శుభపట్టణం ♦ బమరేశునకు నెట్టు లమరావతియొ యట్టు♦లమరియుండు

తే. దానిచుట్టును దగ రజ♦తమయమగుచుఁ
బాండురంబయి ప్రాకార♦వరము వెలయు
హార్మ్యముఖములు హేమమ♦యంబు లగుచుఁ
దనరు వైడూర్యతోరణ♦తతులు చెలఁగు. ౧౧ 1285

చ. కరులు హయంబులుఁ రథని♦కాయము నిండి చెలంగ నెప్పుడుఁ
ధరుణిరో! వాద్యనాదములు ♦ తన్మయతం గనఁజేయుచుండ, నె

వనశైలసరిత్సరసులఁ, గనుచును దగ వానిగడచి ♦ కడఁకం జనియెన్. ౭౪

క. వరతిమిర క్రూరయుమై, వరుణాలయుమెల్ల దీవ్రవ♦తులకు నతమున్
శరణము నక్షయమును నౌ, సరిత్పతిని జేరి దాఁటె ♦ సత్వరమంతన్. ౮౪

క. జనకసుతం గొనిపోయెడు, దనుజునిఁగని సంభ్రమమునఁ ♦ దరఁగ లడఁగఁగాఁ
బెనుఫణులు మత్స్యములు లో,నన యుంటఁగ సాధ్వసంబు♦నం గంధి తగెన్.

క. చారణులు ఖచరు లత్తఱి, నారావణుఁ గాంచి యీద♦శాస్యుఁడు తెగునం
చారసి పలికిరి సిద్ధులు, నాహూఢిగ నట్లె పలికి ♦ రాతని మృతినిన్. ౧౦౪ 1471

క. దనుజుఁడు రూపముఁ దాల్చిన, తనమృత్యువుగాఁ జెలంగు ♦ తరుణిని గంపం
బును గాంచుదాని నంకం,బునఁ దాలిచి లంకఁజొచ్చెఁ ♦ బొంగెడు కాంక్షన్.

తే. రాజమార్గంబు లెన్నఁగ ♦ రమ్యగతిని
జక్కఁగా వేర్పడంగఁ జెం♦పెక్కువురిని
జేరి సేవకనిబిడవి♦స్తృతసుకక్ష్య
లను దగం బొల్చు నంతిపు♦రిని ముదమున. ౧౨౪ 1473

సీ. అంతఁ బ్రవేశించె ♦ నప్పుడా దనుజుఁడు మహితశక్తిస్ఫూర్తి ♦ రహిఁ జెలంగు
చున్న స్వయంప్రభ ♦ నొకట బిలంబున మయుఁడుంచినట్లు ల♦క్ష్మానవతిని
శోకమోహంబుల ♦ స్రుక్కినదానిని [1]నసితలోచన సీత ♦ నసురమాయ
వలె నుండి నిజముగా ♦ వచ్చినయట్టులే కనఁబడి తానగ్నిఁ ♦ గడఁకఁజొచ్చి

తే. యున్నదాని నెఱుంగక ♦ యుంచె నచట;
నంతటఁ బిశాచములరీతి ♦ నతిభయంక
రముగఁ గన్పడుచున్నట్టి ♦ రాక్షసాంగ
నలను గని యీమెఁ బురుషుఁడే ♦ నారియేని. 1474

క. నాయనుమతినిం బొందక, యేయెడలం జూడఁగూడ ♦ దిఁకననుచు వినుం
డీయంగన మౌక్తికసము,దాయంబును రత్నములను ♦ హాటకరాశిన్. ౧౫

తే. అంబరాభరణంబుల ♦ నరసి దేని
నెంతగోరునో నాకు మీ♦రిచ్చునట్లె
యీబిడకు నీయవలయు; నిం ♦ దెవతిగాని
తెలియకయొ లేక తెలిసియో ♦ లలన కిచట. ౧౬ 1476

చ వినుఁ డినుమంత యప్రియము ♦ వేడ్క నొనర్చునొ దానిప్రాణముల్
చనునని యెన్నఁగాఁదగును ♦ సారసలోచనలార యంచు న

1 ఇందలి యర్థము తిలకవ్యాఖ్యానుసారమని తెలియునది. మాయారూపైవైషా సీతాయా లంకా మాగతేతి ధ్వనితమ్. ముఖ్యమాతాత్వగ్నిం ప్రవిష్టేతి పూర్వమేవ ధ్వనితమ్, అతఏవ రావణస్య హావనీయైషాజాతా మయాత్వాదేవ రావణస్య తదజ్ఞానమ్-అని తిలకవ్యాఖ్య.

కనఁబడవీ లోకత్రయమున నాతఁడు మున్ను తిరిగె ♦ ముల్లోకములన్. ౩౩

క. తనయన్నతో విరోధం,బునుగొని యెల్లెడఁ జరించెఁ ♦ బోల నతండా
దనుజుని నెఱుంగుఁజుమ్మా,తనితోడన్ మైత్రి సేయఁ ♦ దగు నీకనఘా. ౩౩½

డెబ్బదియొకటవ సర్గము సంపూర్ణము.

---

## ౭౨ - వ సర్గము.

కబంధుఁడు నిజరూపము నొంది తగినమిత్త్రుని రామునకుఁ దెల్పుట.

క. అనుచుఁ గబంధుం డాడిన, విని యావీరోత్తములు సు♦విస్తృతమా త
త్తనువు గిరిప్రదరంబున, కనువుగఁ దోడ్తెచ్చి చేర్చి ♦ రద్దానిఁ దగన్. ౧

క. అనలున కాహుతి చేసిరి;, దనుజుని దేహమును నాల్గు♦దట్టులఁ గాలం
గను మంచుపెద్దకొఱవులఁ, గొనిచితి సంతటను రగులు♦కొనఁజేయంగన్. ౧½

ఆ. లక్ష్మణుండు చేసె ♦ లలి నది యంతటఁ, జక్కఁగా జ్వలింప♦సాగె; దనుజ
మూర్తి యపుడు నేతి♦ముద్దవలెం దగి,యున్నమెదడు మిగుల ♦ నున్నకతన. ౨½

చ. [1]అనలుఁడు మెల్లమెల్లఁగను ♦ నాతనిదేహముఁ గాల్చె నమ్మహా
దనుజుఁడు భూరిబాహుబల♦దర్పితుఁ డాచితినుండి లేచి పా
వనతరమాల్యవస్త్రముల ♦ భాసిలి ధూమవిహీనవహ్నినాఁ
దనరుచు సుందరాకృతిని ♦ దద్దయుఁ జూడ్కుల కింపుఁ బెంపుచున్. ౪ 1979

చ. వెలయుచు లేచె నెంతయును ♦ వెల్గుచు నచ్ఛవిభానురాంబరం
బుల ధరియించి యంతటను ♦ భూషణముల్ వెలయంగ హృష్టుఁడై
యలరుచు నందునుండి జవ♦మారఁగఁ బైకెగసెన్; గబంధుఁ డు
జ్జ్వలమయి హంసయుక్తమయి ♦ సాంద్రయశంబున మించుచున్న ని
ర్మలమగు వ్యోమయానమున ♦ రాజిలి దిక్కుల వెల్గఁజేయుచున్. ౬ 1980

క. తనరారుచు నాకాశం,బుననుండియె రాముఁ గాంచి ♦ ముదమునఁ బలికెన్
జనకజ యేగతి దొరకునొ, విను రామా యావిధంబు ♦ వివరింతు నిఁకన్. ౭

సీ. షడుపాయములు నాఁగ♦సంధివిగ్రహయానములునాసనద్వైధ♦ములుసమాశ్ర
యము నివ్వి చెలఁగు; క్ష♦మాధిపులోరామ!యవ్వానిఁబట్టియే♦యాత్మకృత్య
ములఁ జక్కపెట్టుచు ♦ నిల నేలుచుందు; రుపాయమ్ములను నేమి♦పనిగల దిపు
డని యందువా విన♦వయ్య యింకన్ దురవస్థ నొందినవాఁడు ♦ నవనిభునొకనిఁ

---

1 మేదసా పచ్యమానస్య మందం దహతి పావకః. అనిమూలము.

మొనరింపవలయునో యు, ట్లనురూపము యుక్తమునగు ♦ నకార్యంబుల్.
క. సరిగ నొనరించితివి; వా, నరపాలక! మిత్రవర్య! ♦ ననుఁ జక్కఁగ నీ
వరసి యిటు తేర్ప సహజ, స్థిరధైర్యము నొందినాఁడ ♦ క్షితిపై నెచటన్. ౧౯
ఆ. నిన్నుఁబోలు బంధు♦వెన్న విశేషించి, యీవిపత్తునందు ♦ నిటు లభించు
టనఁగ దుర్లభంబె♦యగుఁజుమీ; యిఁకనేమి, యన్న సీతయెందు♦నున్నదనుచు.
క. దనుజుఁడు దురాత్ముఁ డతిభీ,తిని గల్గంజేయునట్టి ♦ దృప్తుఁడు వాఁడెం
దును నివసించునో యదియుం, గనుఁగొనెడు ప్రయత్నమింకఁ♦గావింపఁదగున్.
క. నే నే మొనరుపఁదగునో, దానిన్ విశ్వాసముంచి ♦ త్వరగాఁ జెపుమా
వానరనాథా! వినుమా, మానితమా క్షేత్రమందు ♦ మహి వృష్టితఱిన్.
తే. సర్వము ఫలించునట్లుగ ♦ సకలకార్య
ములును నీకోర్కికనురూప♦ములుగ మిగుల
సిద్ధినొందును నాయందుఁ; ♦ జెప్పవయ్య
యిప్పుడభిమానమున నేనె ♦ యిట్లునీకు. ౨౦ 272
క. [1]పలికితిఁగద యోవానర', తిలకా! యిప్పల్కు నీమ♦దిని సత్యముగాఁ
దలఁపుము; నే నిదివఱకుం, బలికినదే లే దసత్య♦వాక్కుల నెపుడున్. ౨౧ 273
ఆ. ఇంకముందుఁ జెప్ప♦నెంచను; నే వాలిఁ
జంపువాఁడ ననుచు ♦ సత్యశపథ
మును నొనర్చువాఁడ ♦ ననియె; నంతటఁ గపి
వరుఁడు వానిమంత్రి♦వరులు గపులు. ౨౨ 274
[2]చ. అనుపమరామవాక్యమును ♦ నందును దచ్ఛపథంబుఁ జక్కఁగా
విని ముదమొంది రిట్లు పృథి♦వీపతి వానరనాథు లొంటి నె
మ్మనములు ప్రీతినొందఁ దగు♦మైత్రినిఁ గూడి పరస్పరంబు నొ
య్యన సుఖదుఃఖముల్ వగపు♦లాడఁగఁ బల్కుకొనంగ నంతటన్. ౨౩ 275
తే. ఎఱుకగల్గిన సుగ్రీవుఁ ♦ డిటు మహాను
భావుఁడై పూరుషశ్రేష్ఠుఁడై ♦ పరఁగురాముఁ
డిట్లు పల్కఁగ విని తన♦హృదయమందుఁ
గార్య మొనఁగూడినట్లు త♦గం దలంచె. ౨౪ 276

ఏడవ సర్గము సంపూర్ణము.

---

## ౮ - వ సర్గము.

సుగ్రీవుఁడు రామునితోఁ దనవృత్తాంతమును జెప్పుట.

చ. తనమది నిట్టులెంచుచు ము♦దంబున లక్ష్మణుముందటన్ మహో

---

1 అనృతం నోక్తపూర్వం మే నచ వక్ష్యే కదాచన-అనిమూ. 2 రాఘవస్య వచ శ్శ్రుత్వా ప్రతిజ్ఞాతం విశేషతః-అనిమూ.

క. అరుదెంచుచు భక్తి నమస్కరణము గావించె; నట్టి♦కార్యమునకు హ
ర్షరతిం గని ధర్మజ్ఞుఁడు, వరసర్వాస్త్రవిదుఁడగుచు ♦ వఱలెడు రాముఁ డ్. ౭

తే. శూరునటు నిలుచుండఁగఁ ♦ జూచి యిట్లు
పలికెఁ బురుషర్షభా! దేవ♦వరులతోడ
వాసవుం డెత్తివచ్చినఁ ♦ బ్రథనమందు
బాణములఁ గూల్పఁ దగుదువు ♦ వాలి యెంత. ౮ 450

క. శరమున నొక్కట సాలో, త్కరమును బర్వతము భూమిఁ ♦ గడులీలను ని
ర్భరశక్తిఁ భేదించితి, వరయఁగ నీయెదుట నెవ్వఁ♦డని నిల్చు నిఁకన్. ౯ 451

క. పురుహూతసలిలపతులకు, సరియగు నిను సుహృదుఁ బొందఁ♦జాలితిఁ గానన్
దరగా నావెతదీఱెను, నిరుపమసంప్రీతి యెసఁగె ♦ నిక్కము రామా!. ౧౦

క. నిను తోఁబుట్టువు రూపం, బునఁ దగు నావైరి నింద్ర♦పుత్రుని నిపుడే
యనఘాచంపుముకైమో, డ్పునుగొనుమిదెయనుచువగలఁ♦బొగులుచుఁబలుకన్.

క. వినియంత మహాప్రాజ్ఞుం, డనఘుం డగు రామచంద్రుఁ ♦ డనుజహితముగాఁ
దనమిత్రు రవిసుతున్ జ, య్యనఁ గౌఁగిటఁజేర్చి యిట్టు♦లనియెం బ్రీతిన్. ౧౨

సీ. ఇక్కడనుండియే ♦ యిపుడె కిష్కింధకుఁ జనుజము ముందు వే♦చనుము నీవు
చని సహోదరునేఁచు♦శతమఖనందను వాలిని బిల్వుమా ♦ బవరమునకు
ననియె; నంతట వార♦లంద ఱు కిష్కింధ కతిజవంబునఁబోయి♦యందునొక్క
గహనవనంబున ♦ ఘోరుహాంతరమునఁ గనఁబడకుండి; రం♦త నినపుత్రుఁ

తే. డంబరము గట్టిగాఁగ మ♦ధ్యమునఁ జుట్టి
పౌరుషమ్మున వాలిఁ బి♦ల్వంగఁ గడుర
వమున నంబర మొయ్యనఁ ♦ బగులునట్లు
భయదముగ నార్చె; నట మహా♦బలుఁడు వాలి. 455

చ. అనుజుని ఘోరరావమును ♦ నంతటఁ గ్రోధము మీఱుచుండఁగా
విని జవమొప్ప నాత్మపురి ♦ వెల్వడి వచ్చెను జెంతనే మృతిం
గనఁదగు కారణంబునను ♦ గంజహితుండెటు లస్తశైల మొ
య్యన విడివచ్చులాగున మ♦హాత్తరసంగరకాంక్ష పొంగఁగన్. ౧౪ 456

## వాలి సుగ్రీవుల మొదటియుద్ధము.

క. అంతట దివి కుజబుధు ల, త్యంతము పోరాడునట్టు ♦ లవ్వాలియు ని
శ్చింతమతియైన ఛాయా, కాంతునిపుత్రుండు పోరఁ♦గాఁ దొడఁగి రనిన్. ౧౫

స్రగ్ధర. భ్రాతృద్వంద్వంబు తీవ్ర♦ప్రబలతరరుషన్ ♦ బౌరుషం బొప్పఁ బూన్కిం
జేతస్సుల్ పెంపుమీఱన్ ♦ శితపవిసముము♦ష్టిప్రచారంబు లొప్పన్
భీతిం గల్పించు మేలౌ ♦ పిడుగులవలెనే ♦ వీరతం దెల్పనౌ కై
ఘాతంబుల్ గ్రాలఁగా సం♦గరము నొనరిచెన్ ♦ గర్వముం బూని మించన్.

ణానిచయముల్ గ్రహించి రఘు♦నాథుఁడు పోవఁగ నమ్మహాత్మునిం
దనుపమకంఠుఁ డై నతప♦నాత్మజుఁ డాతని వెంటనంటుచున్. ౨౹ 476

క. బలశాలి లక్ష్మణుఁడు నుజ్జ్వలతేజుఁడు వెనలి; రంత ♦ బలువీరుండై
వెలయు హనుమంతుఁ డట్లే, నలనీలులు వానిరాధి♦నాథుం డగుచున్. ౩౹

క. గురుతేజుఁడు నగుతారుఁడు, పరమప్రమదమున రాము♦భద్రునివెనుకన్
నిరుపమవిక్రమములఁ బోయిరి; [1]వారలు పూలగుత్తు ♦ లెసఁగు తరువులన్.

చ. కనుఁగొనుచున్ బ్రసన్నతర♦కాండములై జలరాశిఁ బొంది పెం
పునఁ దగునత్తరంగిణుల ♦ భూరిగృహంబులరీతి నొప్పుచుం
గనఁబడుకందరంబులను ♦ క్ష్మాధరపంక్తిని భూధ్రరంధ్రరా
జిని దనుయంతనేర్పడిన♦చిత్రగుహాళిని గూటసంతతిన్. ౫౹ 479

సీ. కనుఁగొన నింపుగాఁ ♦ గ్రాలుగుహావిశేషంబుల గాంచుచుఁ ♦ జనిరి; మఱియు
వైడూర్యములవలె ♦ వఱలుపత్రంబులఁ గొమరొంది యాకోశ♦కుట్మలముల
నలరుపద్మంబుల ♦ నందంబుఁగుల్కెడు సలిలపూర్ణతటాక♦సముదయములఁ
గారండవంబుల ♦ సారసంబుల హంస జలకుక్కుటంబులఁ ♦ జక్రవాక

తే. ములను బహువిధజలపత♦త్త్రులను గూడి
వానిఁ గాంచుచుఁ బోయిరి ♦ వారు మఱియు;
లేఁతపచ్చిక మేయుచు ♦ భీతిలేక
వనములందెల్లఁ దిరుగుచు ♦ వఱలువాని. ౬౹ 480

క. నిలువంబడి యిచ్ఛాగతి, సలుఁగడలం జూచెడుహరి♦ణంబులఁ గనుచున్
జెలఁగుచుఁ జనుచున్ మఱియును,బలమునభీతిదములగుచు♦భయరహితములై.

సీ. వనతటాకములకు ♦ వైరులై శుక్లదంతవిభూషితంబులై ♦ తటములెల్లఁ [గు
గూలునట్లుగ స్వేచ్ఛఁ♦గోరాడుచునుముదంబులమీఱియొంటిగాఁ♦బొలిచితిరు
చును శైలతటములఁ ♦ గనుఁగొని త్రోయుచు జంగమాద్రులవలె♦జలదములవి
ధంబున నొప్పుచు ♦ ధరణిపరాగంబునను బ్రుంగియున్నట్టి ♦ వనగజముల

తే. వనచరములగు నన్యమృ♦గనికరముల
నంబరంబునఁ దిరుగువి♦హంగములఁ
గనుచుఁ ద్వరపడిపోయి; రా♦కపివరేణ్యు
వెంట హనుమన్ముఖులు మహా♦విక్రములు. ౧౨ 482

క. చనుచున్నతఱిని దశరథ, తనయుఁడు తరుపుంజముల ని♦తాంతము బెడఁగై
కనఁబడువనముం గని యి, ట్లనియెన్ సుగ్రీవుతోడ ♦ నాశ్చర్యమునన్. ౧౩

చ. ఘనతతినావిశాలమయి ♦ క్రమ్మతరంబయి యగ్రభాగమం
దనుపమరీతిఁగా నరటు ♦ లందముగాఁ గనుపట్ట వెల్గునీ

1 పుష్పభారావలంబినః-అనిమూలము.

వనమిది మేఘ మభ్రమున ♦ భాసిలునట్లు వెలుంగుచున్న దీ
వనము తెఱంగు నే వినఁగ ♦ వాంఛను గాంచితి మిత్రమా! యిఁకన్. ౧౮౪

క. కోరిక దీనిం దీర్పుము, నేరుపునన్ వానరేంద్ర! ♦ నీవిపుడన్నన్,
శ్రీరామువాక్యమును విని, తా రయమునఁ జనుచుఁ బలికెఁ ♦ దద్వనవార్తన్.

సీ. ఇది యొకయాశ్రమ ♦ మిది విశాలంబయి శ్రమములఁ బోఁగొట్టఁ♦జాలియుండు
నుద్యానవనముల ♦ నొప్పుచు సుస్వాదుమూలఫలోదకం♦బులఁ జెలంగు;
*మును సప్తజను లను♦మును లేడుగురు నియతవ్రతంబులఁ దమ♦తలలఁ గ్రిందు
గా నిల్పి నియతంబు♦గా జలంబులనుండి తపముచేయుచు నుం డ్రు♦తన్మునులిట

తే. సప్తరాత్రములకు నొక్క♦సారి పూని
వాయు వాహారముగఁ గొని ♦ వరుస సప్త
శతశరత్తులు తపమును ♦ సల్పి తనుయు
తులయి స్వర్గమునొందిరో ♦యురఘుశౌర్య!. ౧౯ 486

చ. వినుమిటు సుప్రభావముని♦వినుల యాశ్రమ మిద్ది భూమిరు
ట్ఘనతరసాల మొప్ప సుర♦కాంతుఁడు దేవతలెత్తివచ్చినన్
దను నెదిరింపరానిగతి ♦ ధాత్రిఁ జెలంగును; బక్షిజాలముల్
వనమున నున్నయున్యమృగ♦వారములోనికిఁ బోవకుండెడున్. ౨౦౪ 487

ఆ. ఏవియేనిదెలియ ♦ కివ్వనంబును జొచ్చు
మరలిరావు సుమ్ము ♦ మ్రుందునందె
యాశ్రమమున నిందు ♦ నాఁడు నచ్చరల యా
భరణరవములు వినఁ♦బడును రామ. ౨౧౪ 488

క. అమలాక్షరగీతధ్వను, లమలతరస్వాదువాద్య♦హారిధ్వను లే
సమయమునను వినఁగాఁబడు, సుమహితగంధంబు వెలయుఁ♦జుమ్ము రఘువరా!.

క. త్రేతాగ్నులు భాసిలు నిట, నేతపనమునందునైన ♦ నిందులకుఁ దగన్
హేతువుగా నీధూమము, నీతరువుల కొనలనల్లి ♦ యిదె కనఁబడెడిన్. ౨౨౪

ఆ ఇది కపోతదేహ ♦ మెట్టులో యల్లెట్టి
నగుచుఁ గానఁబడెడు ♦ నతినిబిడము
గాఁగ; వృక్షము లివి ♦ కడు ధూమసంసక్త
శీర్షములయి యెపుడు ♦ చెలఁగుచుంట. ౨౩౪ 491

క. ఘనతతిచేఁ గప్పంబడి, కనఁబడు వైదూర్యగిరుల♦కై వడి నిపిగో
తనరారెడు ధర్మాత్మా, యనుజుఁడు నీవును దమిం బ్ర♦యతచిత్తులరై. ౨౪౪

చ. మనముల నెద్దియే ఫలము ♦ మానక గోరుచు నందనంబు ల
మ్మునులగుఱించి చేయుఁ డల♦ముఖ్యమునీంద్రులు భావితాత్ములా

* అత్రసప్తజనా నామ మునయ స్సంశ్రితవ్రతాః-అనిమూలము.

రీతిని నునిచిన ♦ శ్వేతాశ్వతరి యనురూపమొందినయట్టి ♦ శ్రుతిని బలిమి
హయవదనుండు నా ♦ యసురుల నోర్చి తెచ్చినయట్లు దనుజుఁడు ♦ సీత జలధి
జలమధ్యమున మఱె ♦ చ్చటనైన నునిచిన సాధించి తెచ్చి యొ ♦ నంగి యుందు;
రాజ్యమందున్నట్టి ♦ రవిసుతు నేటికి వెడలఁగొట్టితి వని ♦ తడయ కతఁడు
తన్నడుగంగఁ దాఁ ♦ నలఁచు నేమోయని తాను త్తరం బీయఁ ♦ దలఁచినట్టి
పల్కులు రాఁగ ని ♦ ప్పగిది మఱియుఁ బల్కె నేను మృత్యువును బొం ♦ దినయవతల
నతఁడు కీశాధిప ♦ త్యంబు పూనుట తగు నన్నుఁ జంపి రాజ్యంబు ♦ నునతఁ డొందఁ
దగుఁ; గాని యొకరితో ♦ దారుణకలహంబుఁ జేయుచుండఁగ ధర్మ ♦ చింతమాని
యి ట్లధర్మమున న ♦ హీనాంబకమున నక్క బడవేయుటయు నిది ♦ పాడిగాదు
నిరపరాధిని వాలి ♦ నేనేల చంపితి నని రాఘవుఁడు చింత ♦ నందు ననుచుఁ
దలపోసి పల్కెడు ♦ పలుకుల నిట్లను బుట్టినవాఁడెల్లఁ ♦ బొలియుటనఁగ
సహజమే కావున ♦ జనులిట్లు కాలము చేనైన మరణంబుఁ ♦ జెందుటనఁగ

ఆ. సహజ మగుచునుండఁ ♦ జనునద్ది యట్లుండుఁ
గాక; నీవు నాకుఁ ♦ గానఁబడక
నను వధించినది యిఁ ♦ కను నీకు యుక్తంబె
యనుచుఁ దోఁచు నేని ♦ యందుల కిట. ౫౦౪ 622

క. పలుకుము సదుత్తరంబో, యిలేశసుత! యనుచు వాలి ♦ యి ట్లస్త్రహతిన్
బొలియింపఁజాలు వేదనఁ, గలఁగుచు మహితాత్ముఁ డతఁడు ♦ కడుఁబీడితుఁడై.

ఆ. అంతకంటె మిగుల ♦ నధికంబుగాఁ బల్కె
వదన మెండ నంత ♦ భానుమూర్తి
పగిది వెలుఁగుచున్న ♦ పరమాత్ము రామునిఁ
గనుచు నూరకుండె ♦ మన మడలఁగ. ౫౨ 624

పదునేడవ సర్గము సంపూర్ణము.

---

## ౧౮ - వ సర్గము.

వాలిప్రశ్నములకు రాముఁడు తగిన ట్లుత్తర మిచ్చుట.

చ. శరహతుఁడై మనస్వినతియుఁ ♦ జాలఁగఁ బోవఁగ వాలి రామభూ
వరు వినయంబు ధర్మమును ♦ భావముఁ గల్గి హితంబునై తగం
బరుషమునై నవాక్యతతిఁ ♦ బల్కెను; రాముఁడు నిష్ప్రభుండుగాఁ
బరఁగు దివాకరుండువలె ♦ వారిని బాసినయబ్దరీతిగన్. ౧౪ 625

సీ. ఉపశాంతుఁ డగునగ్ని ♦ యొప్పుననిష్ప్రభుండగుచు నిశ్చేష్టుఁడై ♦ యమలకాంతిఁ
బాసియుండిన హరీ ♦ శ్వరుఁ గని ధర్మార్థగుణయుక్తమై సీతిఁ ♦ గోమరుమీఱు

ఆ. అనుసరించియుల్లి ♦ యొనరింపఁ గష్టము,గాఁగఁ గానఁబడినఁ ♦ గాదనకయె
వానిఁ జేసితీఱ♦వలయు నీయంగదుఁ, డనయము సుఖవృద్ధి ♦ నంది పెరిగె. ౭

క. వినుమా! సుఖముల కర్హుం, డనయంబగు, వయసునందు ♦ నరసినబాలుం
డనవచ్చుఁగాని బుద్ధిం,గన బాలుఁడు గాఁడు వీఁడు ♦ ఋక్షాస్థలి నిచటన్. ౭౹

తే. బాష్పపూర్ణాస్యుఁడై యదె ♦ పడియె యున్న
వాఁడు వానిని జూడుమా ♦ వీఁడు నాకుఁ
బ్రాణములకంటెఁ బ్రియుఁడయి ♦ వఱలు నీవు
కన్నకొడుకని వీనినిఁ ♦ గావవలయు. ౮౹ 774

సీ. నేనేగుచున్నాఁడఁ ♦ గానఁ దండ్రియొ లేనికొఱఁతచే నీతఁడు ♦ గుందకుండ
నన్నివిధంబుల ♦ నరసి వీనిం గావవలయును నోవనచర♦వర్య, వీని
కిఁకమీఁద నావలె ♦ నేమిగోరినవాని నెల్లనిచ్చెడుదాత ♦ వెల్లవేళలఁ
బోఁదోలి కాపాడఁ♦బూనురక్షకుఁడవు భయములు గల్గ న♦భయము నొసఁగు

ఆ. వాఁడ వీవెకాక ♦ వసుధ మఱెవ్వరు, గలరు? శ్రీయుతుఁడయి ♦ క్రాలుతార
కొమరుఁ డితఁడు విక్ర♦మమున నీసాటియై, దనుజులనువధించు♦తఱినిబూన్కి.

క. నీముందునిలువఁగాఁ గలఁ, డీసుతుఁడంగదాఖ్యుఁ ♦ డెన్నఁగ నీవు దు
ర్దామవయస్కుఁడు నై, భీమాయతబలుఁడు నగుచుఁ ♦ బెంపారుఁజుమీ.

క. అతిజవవంతుఁడు గావున, నితఁ డనిమొన విక్రమంబు♦నే నెఱుపుచు ను
ద్ధతిమీఱఁ దనకుఁ దగుకృ,త్యతతులఁ గావింపఁగలఁడు ♦ హరికులనాథా!. ౧౨

సీ. వినుము సుషేణుని♦తనయ యీతార సూక్ష్మార్థనిశ్చయముల♦యందు భావి
వివిధాపదలయందు ♦ సువిహితబుద్ధియై తనరుఁ జుమ్మా! యీని♦తంబిని యొక
యాశయంబును జెప్ప♦నదియుల్లియగుఁగాని మార్పునొందదు గాన♦మానసకీమె
చెప్పినయట్టులే ♦ చేయఁగా వలయును సంశయమొందఁగాఁ ♦ జనదు నీవు

తే. రామకార్యమునందుమా♦త్రము విశంక
నొందకప్పుడె పూనిక ♦ నొనరుపఁదగుఁ
జేయవేని యధర్మంబు ♦ చేకురుటయె
కాక యవమానితుండయి ♦ కరుణవీడి. ౧౪౹ 778

క. నినుఁ జంపుఁ జుమ్ము రాముఁడు, వనచర! దేవేంద్రదత్త♦భర్మాంచితమా
లను దీని నిపుడె కొనుమా, ఘన తేజఃకలితమగుచుఁ ♦ గ్రాలెడునిదియున్.

క. నే మృతినొందిన నవ్వల, నీమాలిక యసమకాంతి♦హీనతఁ గనుఁ జూ
నే మృతినొందకమునుపే, తామరసనఖాత్మజన్మ ♦ తగఁ గైకొనుమా!. ౧౬

చ. అనియిటు వాలిపల్కుటయు ♦ నయ్యినసూనుఁడు భ్రాతృసౌహృదం
బునఁ బ్రమదంబు వీడి వగఁ♦బొంది తమోగ్రసితాబ్జబింబ మ

వినుమిఁక వీరపత్నివయి ♦ విశ్రుతిఁ గాంచిననీవు జీవితం
బును విడనాడుదాన నని ♦ పొక్కుచుఁ బల్కుట యుక్తమెట్లగున్. ౮౧౪ 876

సీ. ఈలోకమంతయు ♦ హేమగర్భునిచేత నిర్మింపఁబడియుంట ♦ నిశ్చితంబె
కద? యాతఁడే ప్రాణి♦గణమునకెల్ల సుఖంబును దుఃఖంబుఁ ♦ గలుగఁజేసి
నాఁడని యెల్లవా♦రాడుదు రాబ్రహ్మ విధియించినట్టి యా♦విధిని మీఱఁ
గారాదు మూఁడులో♦కములకు నంతయు నావిధికిని లోను♦వై మెలంగుఁ

తే. గాన దుఃఖింపకుండుమా! ♦ కాంతుఁడున్న
తఱినివలెనె సుఖమును సం♦తసము నొందఁ
గలవు నీపుత్త్రరత్న మం♦గదుఁడు యావ
రాజ్యమును బొందఁగలవాఁడు ♦ రాజవదన!. ౮౩ 877

చ. వనచరనాయకుండయిన♦వాలి హతుండగునట్లుగా విధిం
చెను మునుపే విరించి యది♦చేకుఱె దానికిఁ జింతనొందినన్
వనితరో! యేమిలాభము భ♦వత్సదృశల్ తగు శూరపత్నులో
ప్పనిపని నిట్లు చేయుదురె ♦ భర్తకునై వగ మానుమా! యిఁకన్. ౮౩౪ 878

క. అని యిట్లు సుప్రభావం, బున రాజిలు రామచంద్ర♦మూర్తి హితోక్తుల్
తనుఁగూర్చి పలుక వీరుని, వనితామణియాటఁ దార♦వాఙ్మహిమమునన్.

[1] తే. తనరిపరవీరహంతయా♦ఘుఁడు రాముఁ
డంచుఁ జక్కనిరూపంబు ♦ మించుచుండ
నూఱడిలి యేడ్చుటను మాని ♦ యూరకుండె
నంత శోకార్తులైనట్టి ♦ యక్కపులను. ౮౮౪ 880

ఇరువదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

## ౨౫ - వ సర్గము.

వాలికి సంస్కారము చేయుట.

క. హరిదశ్వతనయు నంగదుఁ, దరుణీమణియైన యట్టి♦తార నిజసహో
దరు నూఱడిలంజేయుచు, దురంతశోకమునఁ దానుఁ♦దోఁగుచుఁ బలికెన్. ౧

తే. ఎంతదుఃఖమునం దపి♦యించినమృతు
నకును దానను మంచియె♦న్నటికిఁ గలుగ
దిపు డనంతరమా కృత్య♦మేమొనరుపఁ
దగిన నద్దానిఁ జేయుఁడు ♦ తఱియెఱింగి. ౨ 882

1 సువేషరూపా-అనిమా. స్వలంకారయుక్తశరీరేత్యర్థః-అనివ్యాఖ్య.

నంతతం గ్రాలుచున్న మే♦ఘాళివలనఁ
దెల్లనయి యున్నయాకస♦మ్మల్లయదిగో!. ౫ 1015

క. కామాతుర మైనట్లుగ, నామనమున కిపుడు తోఁచె ♦ నయగుణనిలయా!;
సౌమిత్రీ! ఘర్మమ్మున, భూమి పరిక్లిష్టయగుచుఁ ♦ బొక్కుచు మిగులన్. ౬

క. నవవర్షవారిఁ దడియుచు, నవిరళవిరహార్తిఁ గుంది ♦ యశ్రుజలము లా
యవనిజ విడుచువిధంబున, జవమున బాష్పములఁ దానుఁ♦జయ్యన విడిచెన్.

సీ. అంబుదోదరమున♦యందుండి వెడలుట మెల్లఁగా నడువంగ ♦ నుల్లసిల్లఁ
జేయుచుఁ గహ్లార♦సీమలవ్యాపించి వచ్చుటచే శైత్య ♦ మచ్చుపడఁగ
నలరుచు మొగలిపూ♦వులవాసనలఁగూడి యుండుట మనమున♦కురుముదంబుఁ
గల్గఁజేయుచు మించు♦గాడ్పులు దోసిళ్లఁ బట్టి త్రావఁగఁదగి ♦ వఱలుఁజుమ్ము

తే. వికసితార్జునభూజమై ♦ విమలకేత, కాధివాసితమైన యీ♦యద్రిశాంత
వైరియై పట్టభద్రత ♦ వఱలు రవిజు, కరణి జలధారలం దగఁ♦గ్రాలు నిపుడు.

సీ. ధరణిధరంబు ల♦బ్దస్తోమకృష్ణాజినంబుల ధరియించి ♦ డంబుమీఱు
[1]ధారోపవీతముల్ ♦ తగ మారుతాపూరితగుహాళియొప్పన♦ధ్యయనమొనరఁ
జేయఁబూనినయట్లు ♦ చెలఁగుచునున్నవి; విద్యుత్కనకకశా♦వితతితాడి
తము మేఘభయదర♦వమునగు నాకాశ మంతర్మహాతాప ♦ మనుభవించు
వడుగురీతిని గానఁ♦బడియెడుఁ గడువడి నిచ్చటఁ జక్కఁగా ♦ నెన్నిచూడ

తే. నసితమేఘాశ్రితం బగు♦నట్టిమెఱపు, రావణాంకస్థలంబునఁ ♦ జేవమీఱఁ
బెనఁగులాడుచు వేదనఁ ♦ గనుచునున్న, సీతవలె నాకుఁదోఁచెడు♦భ్రాతృవర్య!.

చ జలదములెల్ల దట్టముగ ♦ సంతతముం దగి పూఁతపూసిన
ట్లలముకొనంగఁ దారకల♦యట్లు చెలంగ గ్రహంబు [2]లబ్జుఁడున్
దెలియఁగ రాకయుండ [3]నిది ♦ దిక్కగుఁ దూరుపుపశ్చిమంబిదే
యలరు నటంచు నేర్పడమి ♦ నంగనలం దమిఁ గూడియున్నకా
ములకు సుఖంబుగా దెసలు♦బోలఁగ నొప్పెడుఁ గంటె లక్ష్మణా!. ౧౩ 1020

సీ. అద్రిసానువులయం♦దంతందుఁ గొండమల్లెలు వృష్టికాలంబు ♦ లలిఁ జెలంగఁ
దత్సమాగమమునఁ ♦ దగినట్టు లాప్యాయతములయి నవ్యామృ♦తకణములను
బాష్పసంరుద్ధతఁ ♦ బరఁగుచుఁ బుష్పించి శోకాభిభూతుఁడ♦నై కలంత
నొందునాకును గామ♦ముద్దీప్తినొందఁగాఁ జేయుచున్నవిచూడు♦మీయెడలను;

తే. ధరరజస్సు ప్రశాంతించె ♦ మరుదధీశుఁ
డెంతొ హిమయుక్తుఁడై వీవ ♦ నిపుడుఁ దొడఁగె
నెండవేఁడిమి మొదలగు ♦ నెల్లదోష
ములును నశియించె దండయా♦త్రలు ధరిత్రి. ౧౪ 1021

---

1 ధారాయజ్ఞోపవీతినః-అనిమూ. 2 అబ్జుఁడు=చంద్రుఁడు. 3 ప్రతిహతాదిశః-అనిమూ, ప్రతిహతాః అజ్ఞాతప్రాచ్యుదీచ్యాదిదిశా విభాగాః-అని వ్యాఖ్య.

నట్టివానికిని, గు♦ర్వంగనాసంగము మొనరించినట్టి య♦మ్మనుజునకును
వ్రతభంగ మొనరించు♦వానికిఁ బ్రాచిత మార్యులచేతనే ♦ యనువదింపఁ
ఆ. బడినయదియొగాని ♦ పుడమిఁ గృతఘ్నున, కెన్నఁ బ్రాచితమది ♦ యేర్పరింపఁ
బడఁగ లేదు;" మనువు♦వాక్యమిద్దియె సుమ్ము, వనచరేంద్ర! రాము♦వలననీవు.

క. మును కార్యంబులఁ దీరుచు, కొని కృతకృత్యుండవగుచుఁ ♦ గోరిక దీరన్
వెనుకన్ రామునికార్యం, బును జేయక యున్నవాఁడ♦వు గద కుమతివై. ౧౨

క. కనుకనె నీవు కృతఘ్నుఁడ, వనార్యుఁడవు మిథ్యలాడు♦నట్టిఁడవుగదా;
వనచర! కృతఘ్నుఁడవు గా,క నీవు కృతవేత్తవేని ♦ క్ష్మాపతి కెలమిన్. ౧౩

క. ప్రతికృతిగా జనకాత్మజ, వెతకుటకుఁ బ్రయత్నమీవు ♦ విధియని చేయన్
జతనము పూనవలయుఁగద, క్షితి మండూకమును దనదు♦చెంతకుఁ బిలువన్.

తే. తలఁచి సర్పంబు కప్పదా ♦ ధ్వనివలె రవ
మును నొనర్చుచునుండు నీ♦వును దొలుతనె
కార్యసిద్ధికినయి సత్య♦కలితునివలె
నాడి యిప్పుడు గ్రామ్యసు♦ఖాభినిరతి. ౧౪ 1328

క. నిరతము గాంచుచుఁ బ్రతినను, బరికింపవు రాముఁడు నిను ♦ వర్షాభువుగాఁ
బరిపరి నఱచెడు భీకర, సరీసృపం బనని యెఱుఁగఁ♦జాలకపోయెన్. ౧౫ 1329

క. కరుణాళువు మహాత్ముఁడు, వరభాగోన్నతుఁడు రామ♦వసుధాపతి తా
దురితాత్ముఁడవని నిను మది, నరయక యే కీశరాజ్య♦ముం దునిచెఁ దగన్. ౧౬

సీ. అక్లిష్టకర్ముఁడై ♦ యలరు రామునియుపకారంబును దలంప♦కయె కపీశ!
నీవుందువే నిద్ధ ♦ ఘోరావాఁడిబాణాళిహతుఁడవై నీయన్న♦యైన వాలిఁ
గనఁబోవఁగలవు, జి♦ష్ణునిపుత్త్రుఁడౌ వాలి హతుఁడయి యేత్రోవ♦నాశ్రయించి
చనియెనో యాత్రోవ♦యును మూయఁబడఁగలే దిప్పటికిని గానఁ♦దప్పఁబోకు
ఆ. ప్రతిన వాలిచనిన♦పథమునఁ బోకుము;, వినుము రఘుకులేంద్రు♦విపులచాప
వరమునుండి వెడలు♦వజ్రసన్నిభబాణ, ములను గానలేదు ♦ మున్ను నీవు.

క. కనుకనె విషయసుఖంబుల, ననూనవిధిఁ బొందుచును మ♦హాత్ముండౌ రా
మునికార్యము మనముననై, నను దలఁపక యుంటి వో వ♦నచరగణేశా!. ౧౮

ముప్పదినాల్గవ సర్గము సంపూర్ణము.

---

## ౩౫ - వ సర్గము.

తార లక్ష్మణు నూఱడించుట.

క. అని యీరీతి సుమిత్రా, తనయుండగు లక్ష్మణుండు ♦ తన తేజోభూ
తిని బ్రజ్వలించుచున్నగ,తిని జూడంబడుచు మిగులఁ ♦ దీవ్రముగాఁగన్. ౧

చ. తన ప్రియమిత్త్రుఁడౌ దశర♦థప్రియనందను ప్రీతికై రుమన్
వనుఁ గపిరాజ్యము న్మతిధ♦నంబును ధాన్యము విత్తము న్మదం
బును గలిగించు వస్తుగణ♦ము న్విడనాఁడు నటంచు నామనం
బునఁ బొడకట్టుచున్నయది; ♦ పూన్కి రణంబున రావణాసురున్. ౧౩ 1346

చ. అనిహతవిక్రమంబు తగు♦నట్లు వధించి మహీజతోడ రా
మునిఁ దగఁ గూర్పఁగాఁగలఁడు ♦ మోదమునం బ్రియపత్ని రోహిణిం
గని జతగూడుచంద్రుగతి ♦ క్ష్మాపతి హాయిగ నుండు నింక సీ
తను దమిఁ గూడి; శూరుఁడగు♦దానవనాథుని పత్తనంబునన్. ౧౪ 1347

సీ. అట శతకోటిస♦హస్రము ల్పుష్పదా♦అయుతముల్ సైన్య మ♦య్యసురనాయ
కునకుండు నిదిగాక ♦ దనుజవీరశతంబు లట్టి సద్భటుల స♦హస్రములును
విఱ్ఱవీగుచునుండు ♦ వీరులౌ వారెల్లఁ గామరూపులు వారిఁ ♦ గలన నోర్వఁ
దరముగా దేరికి ♦ దనుజవీరుల వారిఁ జంపక సీతను ♦ శౌర్యమున గ్ర

తే. హించుకొని పోయినట్టి లం♦కేశుఁ జంప
నలవియేగాదు; తద్దను♦జుల రణమునఁ
జంప శక్యంబుగాదు ల♦క్ష్మణ! మఱియును
నిస్సహాయత నినజుఁడు ♦ నిలిచి యసని. ౧౬ 1348

క. క్రూరక్రియుఁడౌ దానవ, వీరుని రావణుని విగత♦వీర్యునిఁ జేయం
గారాదు, దనుజవార్తల, వీరుండగు వాలి నాకు ♦ వివరించెఁ దమిన్. ౧౭

చ. హరికులపుంగవుండయిన ♦ యామహితాత్ముఁడు వాలి రాక్షసే
శ్వరువిషయంబులం దెలియు♦వాఁడగుటన్ ముదమొప్ప నాకు నా
దరమున నిట్లుచెప్పె మును; ♦ దానవువార్తల నేనెఱుంగ నే
వరుసను వింటినో యటులు ♦ వారక చెప్పెద నాలకింపుమా!. ౧౮ 1350

క. మీకు సహాయము చేయుట, కైకదనము సేయఁ బెక్కు♦కపులను బ్లవగా
నీకాధిపతులఁ దోడ్కొని, యీకిష్కింధకును రాఁగ ♦ నెందఱొ వీరుల్. ౧౯

తే. పంపఁబడి యున్నవారు త♦పనతనూజుఁ
డితఁడు శౌర్యాధికులయి య♦హీనబలులు
నయినవానరవీరుల ♦ యాగమనముఁ
జూచుచుండుట రామునిఁ ♦ జూడరాఁడు. ౨౦ 1352

తే. రాముకార్యంబు తీరుప♦రానికార
ణమిది యోలక్ష్మణా మున్నె ♦ క్షమసుత వెద
కంగఁ బంపుటకై ప్లవ♦గబలమెల్లఁ
బంచదశరాత్త్రములకు లో♦పలనె యిటకు. ౨౧ 1353

క. తప్పక రాఁదగుననియును, దప్పినచో మరణశిక్ష ♦ దప్పదనియు ని

[1] తే. ఎవఁడు ధర్మార్థముల మాని ♦ యెపుడు కామ
ము నె ముదంబున సేవించు♦మనుజుఁ డతఁడు
భూరుహాగ్రతలప్రసు♦ప్తుండు వోలె
ద్రోఁచఁ బడి యవ్వల న్మేలు♦గొనఁగలండు. ౨౧॥ 1417

చ. అరుల వధింపఁ బూన్కిఁగని ♦ యట్టులె మిత్రుల సంగ్రహింప నా
దరమును గాంచి యర్థమును ♦ ధర్మముఁ గామముఁ గాలవేత్తయై
సరిగ భజించుచుండ్ బాదలు ♦ క్ష్మాపతిమాత్రమె రాజధర్మముం
గరము సను స్థరీతులను ♦ గాచినవాఁడగుఁజుమ్ము మిత్రమా!. ౨౨॥ 1418

సీ. శత్రునిషూదనా! ♦ సంగరమొనరింపఁ దగినకాలంబిది; ♦ తప్ప కిపుడు
చేయంగఁ దగుపని ♦ చెచ్చెఱ సచివులా కపులతో యోజింపఁ♦గడఁగుమీవు;
నావిని సూర్యత♦నయుఁడు రామున కిట్టు లనియె నోజయశీల! ♦ యశము సంప
దయు శాశ్వతంబగు ♦ ధరణిరాజ్యము నివి మును నేను బోఁగొట్టు♦కొనినయవ్వి

తే. దేవ! మీయిరువురిదయఁ ♦ దిరిగి నాకుఁ
జక్క లభియించినవి; ధర ♦ జనుఁ డెవండు
తనకుఁ జేసినయుపకార♦మునకు బదులు
సలుపఁ డధముఁ డతండగు♦జనులలోన. ౨౬ 1419

క. అరిసూదన! యీవానర, వరులెల్లను బోయి ధరణి♦బలవంతులుగాఁ
బరఁగు సను స్థకపులనుఁ, స్వరపెట్టియె వచ్చి రిపుడె ♦ వనములలోనన్. ౨౭

తే. రామ! కాంతారములను దు♦ర్గనుధరాస్థ
లములఁ జక్కఁగఁ దిరిగి భ♦యము గలుగఁగఁ
జేయునాకృతులన్ బా♦క్రీసమృద్ధి
గలుగు నెలుఁగులఁ, గొండము♦చ్చులను బిల్చి. ౨౮ 1421

ఆ. వచ్చిరిటకు రామ! ♦ వానరు ల్దివిజగం, ధర్వజనితులగుచుఁ ♦ వనరి కామ
రూపులగుచుఁ దుల్య♦రూపులౌ స్వీయసై,న్యముఁ గూడి వచ్చి♦నారు వేగ.

క. కొందఱు వచ్చుచునున్నా, రిందఱు ననకార్యమందె ♦ యాసక్తులు నూ!
కొందఱు నూఱులకొలఁదిని, గొందఱు లక్షప్లవంగ♦కుంజరములతోన్. ౨౯॥

[2] సీ. కొందఱు కోటుల♦కొలఁది కోఁతులతోడఁ గొందఱయుతసంఖ్యఁ♦గూడివచ్చు
చున్నారు వానర♦యూథనాథులు కొంద ఱర్బుదసంఖ్యతో ♦ నల్లె కొంద
ఱరుదుగ ఖర్వసం♦ఖ్యలవానరులతోడ నల్లె మధ్యాఖ్యసం♦ఖ్యలకపులను
గొంద ఱంత్యములతోఁ ♦ గొందఱు కీశేంద్రులాగిసముద్రములతో♦నొక్కరీతిఁ

1 సన్నతాగ్రే యథాసుప్తః పతితః ప్రతిబుధ్యతే-అనిమూ 2 ఇందుఁ జెప్పినసంఖ్య మూ
లానుసారముగనే వ్రాయఁబడియె నని యెఱుంగఁదగు.

వచ్చి నిల్చెను; గపి♦వరుఁడై మహాత్ముఁడౌ సుగ్రీవునకు మన♦స్సునకుఁ గూర్చు
మిత్రుఁడై సిరికిని ♦ బాత్రుఁడై తగు దధిముఖుఁడును బదికోట్ల♦ముఖ్యకపులు
దనను గొల్వంగవ♦చ్చెను; శరభుండును, గుముదుండు వహ్నియు♦నమితబలము
గల రంహుఁడును వీరు ♦ గాక మహాబలుల్ కామరూపులు నయి♦క్రాలువనచ
రులు యూథనాథులు ♦ పలువురు చనుదెంచి పర్వతంబులు వన♦పంక్తి భూమి
నావరించిరి; వారి ♦ నందఱ గణుతింప శక్యంబు గాకుండు ♦ త్క్ష్మాతలమున
దేవయోనులు గానఁ ♦ బావనమూర్తు లప్రాకృతులును నగు ♦ వనచరేంద్రు
లును బ్రాకృతులగు న♦వ్వనచరు ల్వచ్చిరి, వార లత్యుత్సాహ♦పూరితాత్ము
లగుటచే దాఁటుచు ♦ నెగురుచు నార్చుచు ఘనములు తీక్ష్ణర♦శ్మిని దగంగ
నావరించెడురీతి ♦ నర్కతనూజుని నావరించిరి; వార ♦ లతులబాహు
బలములు వెలయు ది♦క్కులు ప్రతిధ్వనులీయ సింహనాదంబులు♦చెలఁగ, శీర్ష
ముల నెత్తి చూచి యి♦మ్ములఁ దమరాకలఁ దెల్పుకొనిరి; నృప♦తిపరిసరము
నకుఁ బోవఁగల్గు వ♦నచరకాంతులు కొంప అడఁకువఁ దెల్పుచు ♦ నంబరాదు
లను సంకుచితముగా ♦ నొనరించుకొని పతి పరిసరంబున నిల్చి ♦ కరములెంతొ

తే. భక్తిజోడించి నిల్చిరి, ♦ పరమధర్మ
వేత్త సుగ్రీవుఁ డప్పుడు ♦ వినయభక్తు
లలరఁ గరముల మోడ్చి వా♦రల రఘూత్త
మునకు నర్పించి కపులతో ♦ ననియె నిట్లు. 1439

చ. వనచరులార! యూథపతి ♦ వారక స్వీయబలంబునెల్ల భూ
ధ్రనికరమందు నిర్ఝరవి♦తానమునందు వనంబులందు నుం
చిన స్వబలప్రమాణమును ♦ జిత్తమునన్ గ్రహియింపఁగాఁ గలం
డనుపమరీతిఁ జేయఁదగు♦నట్టు లటంచు వచించి యంతటన్. ౪౪|| 1440

ముప్పదితొమ్మిదవ సర్గము సంపూర్ణము.

---

## ౪౦ - వ సర్గము

సుగ్రీవుఁడు సీతను వెదకుటకై వినతునిఁ దూర్పునకుం బంపుట.

చంపకమాలిక:—

వనచరనాయకుండు పరి♦వారజనంబులు సైన్యముల్ మనం
బునకును దృప్తినీయఁ బర♦భూధవగర్వమడంచునట్టి రా
మునిఁ గని పల్కె విక్రమము ♦ భూరిబలంబును గల్గి నే నెఱిం
గిన బహురాష్ట్రవాసులను ♦ గేవలమామకరాజ్యమందు నుం
డిన ప్లవగేశ్వరుల్ సతత♦నిర్మలశీలురు కామరూపులై
తనరి మదద్విపాభులయి ♦ తప్పక వచ్చినవారు; భీకరుల్

ఆ. దానియంతరమున ♦ మానితవాసనల్
వెలయు కుసుమములను ♦ విలసిలెడు మ
హామహీజవితతు ♦ లలరు నయ్యపి రాజ
తములు; తత్తరువులు ♦ తనరుచుండ. ౪౪ 1483

క. గిరియొండు ఋషభమనఁగాఁ, బరఁగును నద్దానియందు ♦ భర్మమయను కే
సరములతోఁ దగు రాజత, సరసిజములతోఁ జెలంగు ♦ సరసు గనదగున్.

తే. రాజహంసలు చెలరేఁగి ♦ రమణఁ గ్రీడ
సలుపుచుండంగ నొప్పునా ♦ సరసు జగతి
యందును సుదర్శనంబన ♦ ఖ్యాతిఁ గాంచి
యలరు; నమరులు కిన్నరుల్ ♦ యక్షవరులు. ౪౫ 1485

క. చారణులు నప్సరస్స్త్రీల, వారముతోఁ గూడి యందు ♦ వారిక్రీడల్
చారుతరంబుగ సలుప న,వారితగతి వచ్చుచుంద్రు ♦ వైభవములతోన్. ౪౬

చ. వనచరులార! క్షీరమయ ♦ వారిధి దాఁటినమీఁద మీరు భూ
తనిచయభీతిదంబగుచుఁ ♦ దా జలరాసులకెల్ల మిన్నయై
కనఁబడు శుద్ధవారిగల ♦ కంధి; యటం దగు నౌర్వకోపసం
జనితము నశ్వవక్త్రము వి ♦ శాలమునౌ బడబాగ్నినాఁగ నొ
ప్పిన గురుతేజ మాజలధి ♦ భీమజలంబుల దాగియుండెడున్. ౪౭ 1487

క. గురుతరతత్తేజమునకుఁ, జరాచరములెల్ల మిగుల ♦ జనమునఁ దగు సా
గరజలమును బ్రళయంబునఁ, గర మింధన మగునటంద్రు ♦ కాలజ్ఞులిలన్.

తే. అందు నివసించు జంతువు ♦ లతులబలప
రాక్రమోపేతములు నయ్యు ♦ నయ్యుదగ్ర
తేజమును గాంచి యౌర్వక ♦ తీవ్రభీతి
నఱచుచుండుట వినఁబడు ♦ ననవరతము. ౪౯ 1489

సీ. ఆశుద్ధజలకంధి ♦ కవలఁ ద్రయోదశయోజనదూరమం ♦ దొప్పునుర్వి
జాతరూపశిలాఖ్య ♦ సాంద్రకీర్తిం గన్న కనకాద్రి యొక్కండు ♦ గలదు, నొప్ప
యాకార మొప్పంగ ♦ నగచరులార! యాయద్రిశృంగంబున ♦ నమృతకిరణ
సంకాశమై ఫుల్ల ♦ సరసిజపత్త్రవిశాలాక్షు మసితవ ♦ స్త్రధరము నయి
తే. వేయిశిరములు తగ భూత ♦ వితతి మ్రొక్క
లిడఁగ నలరుచు భూస్థల ♦ మెల్ల మ్రోయు
చును ననంతాహ్వయమున ఖ్యా ♦ తిని జెలంగు
నాదిశేషువుఁ గనఁగల ♦ రచట మీరు. ౫౧ 1490

క. కనకమయతాలతరు వా, తని కేతన మది శిరస్త్రి ♦ తయమునఁ దగి చ
క్కని వేదిక యొప్పంగాఁ, దనరెడు నాపర్వతాగ్ర ♦ తలమున బెడఁగై. ౫౩

చ. అని యువరాజు వాలిసుతుఁ♦డాడిన వానరులెల్ల నొక్కరీ
తిని కరుణంబుగా ననిరి; ♦ తీక్ష్ణతరంబగు దుస్స్వభావముం
గను రవిసూనుఁ, డర్కకుల♦కాంతుఁడు రాముఁడు కాంతయందుఁ బ్రే
మను గనుపాఁడు గావున క్ష♦మానుతఁ గానక యెల్లవారముల్. ౩౪½ 1853

క. తనచెంతకు రాఁ గని రా,మునకుఁ బ్రియంబుగనె మనల ♦ ముందుగ నధియిం
చును నంశయంబులే దిఁక, మన మరుగుటఁ దగదు కీశ♦ముంజను దరికిన్. ౩౫

క. ఎవఁడపరాధ మొనర్చునొ, యవనీశునికడకు నాతఁ ♦ డరుగంగ దగదో
యువరాజా! సీతాదే,వి వెదకి యవ్వార్తనెల్ల ♦ విధములఁ దగఁగాన్. ౩౫½

తే. ఎఱుఁగఁజాలితి మేని క♦పీశుఁడగుచు
వీరుఁడౌ సూర్యతనయుని♦వీటి కరుగు
దము, మహీసుతవార్తసుం♦త యును దెలియ
దేని యిచటనె యసువుల♦నెల్ల విడిచి ౩౬ 1856

క. అరుగుదము యమునియింటికిఁ, బరువడి నని; రట్లు చాల♦భయమున వ్యథలం
గర మనుభవించు నవ్వన,చరులాడినపల్కులు విని ♦ సాధుతమిూఱన్. ౩౭

క. వారల కిట్లని చెప్పెను, దారుఁడు వగచుటయుఁ జాలుఁ ♦ వగ నామాటల్
మీరిష్టపడిన నీబిల, మేరీతిగనైనఁ జొచ్చి ♦ యిందుండ మిఁకన్. ౩౭½ 1858

సీ. ఇది మాయచే రచి♦యింపఁగాఁ బడినదిగద, యట్లుగాన నె♦క్కరణినైనఁ
జొరఁగరా దెవరికిఁ ♦ దరువులు జలములు భోజ్యపదార్థముల్ ♦ పుణ్యపాన
సద్ద్రవ్యములు చాలఁ♦గాఁ గల విందులోఁ గాన వాసార్హ మీ♦కందరంబు;
శక్రరాఘవకపి♦సత్తములవలని భయ మిసుమంతయుఁ ♦ బర్వదిచట;
తే. ననుచు నంగదుపల్కుల ♦ ననుమతించు
నట్లు తారుండు చెప్పిన♦యప్పలుకుల
వనచరుల్ విని కార్య మె♦ఖ్భంగిఁ జేయ
హింస గలుగదొ యటుచేయుఁ ♦ డిప్పు డనిరి. ౩౮½ 1859

ఏఁబదిమూఁడవ సర్గము సంపూర్ణము.

---

## ౫౪ - వ సర్గము.

హనుమంతుఁ డంగదుని యభిప్రాయమును దూలనాడుట.

చ. హనుమయుఁ దారకాధిపని♦భాననుఁడై తగు తారుఁడిట్టు ల
వ్వనచరసంఘముం బలుక ♦ వాలిసుతుం డిఁకఁ గీశరాజ్యముం
గొనునని యెంచె; నయ్యనిలు♦కూర్మికుమారుఁడు వాలిపుత్త్రుఁడై
తనరెడు నంగదుంగని ని♦తాంతము బుద్ధిఁ దలంచె నివ్విధిన్. ౧ 1860

స్థిరచిత్తమునఁ జెలంగుచు, దరుణులఁ బుత్త్రకుల వీడి ♦ త్వన్మతిరీతిన్. ౮౪

క. చరియింప నొల్ల రెంతయు; సరిగా నీయెదుటఁ జెప్పఁ♦జాలరు విను వా
నరరాజు జాంబవంతుఁడు, గురుకపియగు నానుహోత్ర♦కుఁడు నీలుండున్. ౯౪

క. నిను సేవించుచు నుండం, గను జాలరు; నేను నట్టి♦ గావున సామా
దినిఖిలసదుపాయంబులఁ, గొని దండోపాయమైనఁ ♦ గొని మన్నెల్లన్. ౧౦౪

క. ఇనతనయుచెంతనుండియె, నినుఁ జేరఁగఁ దీయ లేవు ♦ నిశ్చయ మిది సూ!
విను బలహీనునితో బల,మున నొప్పు జనుండు వైర♦మును గొనఁ జెల్లున్.

క. అని నీతివేత్త లందు ర,వని బలహీనుండు పగను ♦ బలవంతునితోఁ
గొనుటొప్పదు బలహీనుఁడు, దనుఁ గాచుకొనంగఁ దగుని♦తాంతముకానన్.

క. బలవంతునితోఁ బగఁగొను, టిల నేమాత్రంబు గూడ ♦ దివు డాత్మబలం
బులు లేకయున్న నీఘన, బిలమే రక్షకమటంచు ♦ వే తలఁచెదవో. ౧౨౪

సీ. తారుఁడీ బిలమని ♦ గారవంబునఁ జెప్పినట్టి యీగుహను శ♦రాళిఁగూల్చ
మనలక్ష్మణునకు ధీ♦ఘనునకు లక్ష్యమే యల్పకార్యముగద ♦ యమరపతియు
మును మయనామక♦దనుజుని గూర్చి యీబిలముపయిన్ వజ్ర ♦ మలఘుగతిని
వైచి యల్పమె చేసెఁ♦బనివైరమునఁ ద్వారమునుమాత్రమే తాను♦నొనరఁ జేసెఁ

తే. గాని లక్ష్మణుఁడో యిప్డు ♦ దీనిఁ బత్త్ర
పుటమువలె భీమసాయకం♦బులను జీల్పఁ
గలఁడు; వజ్రాశనిసమాన♦ములు ననూన
శక్తికంబులు నగునట్టి♦సాయకములు. ౧౪౪ 1876

క. కలవెన్నియొ గిరీంద్రం,బులనున్ భేదింపఁగలవు; ♦ పూని విరోధం
బల సుగ్రీవునితో నీ, బిలమున నీవుండునట్టి♦వృత్తిఁ గొనినచోన్. ౧౫౪

వ. వనచరులెల్ల నినువ్వలి ♦ వైళము నిశ్చితచిత్త మొప్పఁగాఁ
జనఁగల; రొక్క వేళ విడఁ♦జాలక నిన్నును గూడియుండఁగా
మనముల నెంచి రేని తమ♦మానినులన్ సుతులం దలంచుకొం
చనయముఁ దాపమొందుచును ♦ నాఁకలిబాధలఁ జిక్కి దీనులై. ౧౬౪ 1878

తే. మంచిశయ్యలు లేమి ని♦స్పృహిఁ బరుండ
నేర కంతట వెనుకనె ♦ నిన్ను విడిచి
పోవఁగల; రంత మిత్త్రుల ♦ నీవు పాసి
హితము గోరెడు బంధుల♦నెల్ల వదలి. ౧౭౪ 1879

చ. అనిలుని తాఁకునం గదలు♦నట్టి తృణంబునకంటె హీనతం
గని దిగులొంది కుందుదువు; ♦ గాఢరయంబును గల్గి వైరులం
దునుముచు నైపఁజాలనిగ♦తుల్ దగనొప్పెడు లక్ష్మణేషువుల్
నిను నవవృత్తిఁ జంపకయె ♦ నిల్వవు సుమ్ము మహేంద్రపౌత్త్రకా! ౧౮౪ 1880

క. మనమా రాఘవుపనికై, వనులందుం దిరిగితిరిగి ♦ బ్రదుకులపై నా
శను మాని యలసి యీఘన, వనములకుఁ వచ్చినాము ♦ వదలనిప్రాన్కిఁ.

క. జనకజయు నింతవఱకును, గనఁబడ దారాముపనికిఁ ♦ గా రావణుతో
ననిచేసి జటాయువు మృతిఁ, గనియెఁ సుఖియన నతండు ♦ గాఁడే తలఁపఁ.

[1]క. వనచరములైన జంతువు, లనయము సుగ్రీవుభయము ♦ నందును గృధ్రే
శుని కది తప్పెను సౌఖ్యం,బును పరమంబైనగతిని ♦ బొందె నతఁడు సూ!

తే. అనిజటాయువుహతుఁడగు ♦ టా దశరథుఁ, డంత మొందుట, వై దేహి ♦ యపహరింపఁ
బడుట వానరులకు నిట్లు ♦ ప్రాణసంశ,యంబు గలిగెను నేమస ♦ నగుఁ బవనజ!

సీ. రామలక్ష్మణులు ధ ♦ రాసుతతోఁ గూడి వనమున నుండుట ♦ వాలి రాము
శరమునఁ దెగుటయు ♦ గురుకోపమున రాముఁ డాజనస్థానంబు ♦ నందు నున్న
[2]యసురుల నెల్లర ♦ నని వధించుటయును నీవికారములు మ ♦ హీశుఁ డలిగి
కైకకు వరము లీ ♦ గల్గుటఁ గల్గెనుగద! యని పల్కఁ; నం ♦ గదుఁడు దుఃఖ

తే. కరములగు పల్కులను నిట్లు ♦ గా వచింప
విని మహామతి సంపాతి ♦ మనను గలఁగ
ధరణిఁ బడియున్న యన్వన ♦ చరుల నెల్లఁ
గనుచు దీనుండగుచు నిట్టు ♦ లనియె నపుడు. ౧౭॥ 1918

తే. వాఁడితుండముగల గృధ్రి ♦ వర్యుఁ డిట్టు
లంగదునిపల్కులఁ విని ♦ యతులరవము
సెలఁగఁ బ్రాణాధికుండయి ♦ యలరుననుజుఁ
డాజటాయువు హతుఁడయ్యె ♦ ననుచు నిచట. ౧౮ 1919

క. నామనను కంపమొందఁగ, భీమరవం బార నెవఁడో ♦ విపరించెడు నిం
దీమాట చెప్పె నతఁడెవఁ,డో మానిత తేజులార! ♦ యురవడిఁ జెపుఁడా. 1920

క. దనుజునకు జటాయువునకు, ననియు జనస్థానభూమి ♦ యందెట్లుగఁ గ
ల్గెను జాలకాలమునకు మ,దనుజునినామంబు చెవుల ♦ యందుం బడియెఁ. ౨౦॥

క. గిరిదుర్గమస్థలంబునఁ, బఱఁగెడు ననుఁ గ్రిందదింప ♦ వాంఛించెద వా
నరులార మిమ్ము; మదనుజుఁ, డురువిక్రమకృత్యములను ♦ నొందెఁ బొగడ్తఁ.

తే. మఱియును గుణజ్ఞుఁ డట్టిఁడౌ ♦ మదనుజాతు
నాహ్వయము చాలదినముల ♦ కార్యులార !

---

1 ముక్తశ్చ సుగ్రీవభయా ద్గత శ్చ పరమాం గతిమ్-అనిమూలము. సుగ్రీవస్య వనచరేశ్వర త్వేన వానరాణామివ జటాయుషోపి సుగ్రీవనిమిత్తకం భయం సంభవిష్యతీ త్యాలోచ్యైవ ముక్త మితి భావః-అని మహేశ్వరతీర్థులు. ఈభావమే యీపద్యమునఁ జెప్పఁబడినది. 2 కైకేయ్యావరదానేన ఇదం హి వికృతం కృతమ్-అనిమూలము.

సీ. వనచరేశ్వరుఁడు జాంబ♦వంతుఁడు కపులును దానును వేగంబ ♦ ధరణినుండి
లేచి యాసంపాతిఁ ♦ జూచి యిట్లనిపల్కె; నెందునున్నది సీత ♦ యెవ్వఁ డామె
నపహరించెను? నామె♦యరుగుచునుండఁగ నెవ్వఁడుచూచెమా♦కెఱుఁగఁ జెపుమ
వనచరులకు గతి ♦ యన నీవె పక్షీంద్ర! వజ్రవేగంబునఁ ♦ బైని బడెడు
ఆ. రాముబాణములను ♦ రాజత్సుమిత్రాత్మ, జప్రయుక్తబాణ♦సాంద్రవిక్ర
మము నెఱుంగలేక ♦ యమితశూరత నెవ్వఁ, డున్నవాఁ డనంగ♦నూహ చెలఁగ.

చ. జనకజవార్తనే యెఱుఁగఁ ♦ జాలప్రియంబును శ్రద్ధనుంచి త
న్గనుచును బ్రశ్న సేయు కపి♦కాంతులఁ బల్కఱు నూఱడించి యి
ట్లనియెను గృధ్రనాథుఁ డిటు ♦ లాజనకాత్మజ రావణుండు వం
చనఁ గొనిపోవఁగా వినఁగఁ ♦ జాలితినో యెవఁడద్దిచెప్పెనో. ౫ 1979

తే. ఇప్పుడాజనకాత్మజ♦యెందునున్న,దో యెఱింగించువాఁడ మీ♦రోగి వినుండు;
చాలయోజనవిస్తృతి♦గ్రాల దుర్గ,మముగ నున్నట్టి యుప్పర్వ♦తమున నేను. ౬

క. పడి చాలకాలముగఁ బె, న్బడలిన శౌర్యాసువులను ♦ బలమెడలంగాఁ
గడువృద్ధుఁడనై తిని నేఁ, బడుచున్న యనస్థఁ గాంచి ♦ పతగతిలకుఁడై. ౭ 1981

క. తనరెడు సుపార్శ్వుఁడను నా, తనయుం డాహారములను ♦ దఱితప్పక నా
కు నొసంగుచుఁ బోషించుచుఁ, గనుచుండును నన్ను; వినుఁడు♦గంధర్వులకున్.

తే. కామ మతితీక్ష్ణమగు, భుజం♦గముల కెల్లఁ
గోప మతితీక్ష్ణముగఁ జెలం♦గును, మృగముల
కగును నెప్పుడు తీక్ష్ణభ♦యంబు, మాకు
క్షుత్తు మిగులంగఁ దీక్ష్ణమ♦గును సతంబు. ౯ 1983

సీ. ఒకనాఁడు క్షుత్తు న♦న్నొకరీతి బాధింప నాహారమును గోరి ♦ యధికమైన
యాశతో నేనుండ ♦ నర్కుఁడు గ్రుంగినతరువాత మాంస మిం♦తయును లేక
తనయుండు నాచెంత♦కును వచ్చె నేను క్షుద్బాధయు దప్పియు ♦ బడలువఱుప
వృద్ధభావంబున ♦ నెక్కుడుకోపంబు గదురుటఁ గొమరుని ♦ గసరినాఁడ;
తే. నతఁడు నాకెగ్గు మోదంబు ♦ నధికమావి
ధంబునన్ సంచరించు నా♦ధైర్య మరసి
యాఁకలికి నోర్వలేకుంట ♦ నపుడెఱింగి
కుపితుఁ డగునన్నుఁ బ్రార్థించి ♦ కోప ముడిపి. ౧౧ 1984

క. తనవృత్తాంతం బంతయు, ననుమానము లేకయున్న♦యట్లెఱిఁగించెన్
వినుఁ డామాటలఁ దెలిపెద,నను నాయన! యంచుఁ బిలిచి ♦ నయముగఁ బలికెన్.

చ. అనిశము పోవునట్లు సమ♦యం బొనరయింతయుఁ దప్పకుండ నేఁ
జని వినువీథి నీకెరను ♦ జాలఁగఁ దే[illegible]దిఁ గోరి సత్వరం
బుననె మహేంద్రపర్వతము ♦ పొంతకుఁ బోయితి దానిద్వార మొ
య్యనఁ గని యావరించి తగు♦నామిషముం గొననెంచి యుంటిఁ జూ! ౧౩

క. మాకుం బ్రాణము దక్కుట, యేకష్టముగాఁగ నున్న ♦ దిప్పుడు కానన్
జేకొని మమ్ముం గావుము, నీకరుణయె తెప్ప దుఃఖ♦నీరధిదాఁటన్. ౩౧

క. దనుజాంతకుఁడు త్రివిక్రముఁ, డన నవతారంబుఁ దాల్చి♦నప్పుడు భూమీ
ధ్రనిచయవనయుతమగు పృథ్వి నిరువదియొక్కమాఱు ♦ తిరిగితిఁ దండ్రీ!.

క. ఈవిధిఁ బ్రదక్షిణంబును, గావించుటె కాక సుధను ♦ గ్రక్కనుకొఱఁ బా
రావారమును మథింపఁగ, దేవతలయనుజ్ఞఁ బూని ♦ దివ్యౌషధులన్. ౩౩

తే. ప్రోగుచేసితి వానిని ♦ భూరిజలధి
వైచి చిలుకుటవలననె ♦ వఱలె నమృత
మపుడు మాకుండెఁ జూ! బలం ♦ మధికతరము
హీనశౌర్యండ నిపుడైతి ♦ వృద్ధతఁ గని ౩౪ 2149

క. విను మాలోపల నీవే, కనుఁగొనఁగా సర్వశక్తి♦కలితుఁడ వటుగా
వున శౌర్యమ్ము బయల్పఱ, చనూనగతి విక్రమింపు ♦ మంజనతనయా!. ౩౫

తే. దాఁటఁగలవారిలోన నుత్త♦ముఁడవుగద
హరివరేణ్య! భవద్వీర్య ♦ మాకృతిఁ గన
నీప్లవంగబలంబెల్ల ♦ నెదలఁ గోరు
చున్నయది లెమ్ము లంఘింపు ♦ మురధి లీల. ౩౬ 2151

క. హనుమంతా! నీకుండు గమనశక్తియు నితరభూత♦మండలమునకుం
గనరాదుగా విపన్నుల, వనచరుల నుపేక్షచేయ♦ వలదు మహాత్మా. ౩౭ 2152

క. మును విష్ణువు బలియొసఁగిన, ఘనదానము సంగ్రహించి ♦ కడుశౌర్యంబున్
గనఁబడఁ ద్రిపదంబులఁ గొల్చినరీతిని దాఁటఁగలవుఁ ♦ జెచ్చెర నుదధిన్.

క. అనియిట్లు జాంబవంతుఁడు, తనుఁ బ్రేరేపింప వాయు♦తనయుఁడు వేగం
బునఁబొదలి సైన్యమంతయు,ఘనమోదమునొందఁ దనదు♦కాయముఁ బెంచెన్.

అఱువదియాఱవ సర్గము సంపూర్ణము.

## ౬౭ - వ సర్గము.

హనుమంతుఁడు వానరుల కుత్సాహమును గల్పించి సముద్రము దాఁటఁ బూనుట.

చ. హనుమయు నూఱుయోజనము ♦ లంబుధి దాఁటఁగ మేనుఁ బెంపఁగాఁ
గని బలవీర్యపూర్ణుఁ గపి♦కాంతుని వానరులెల్లఁ జింత నో
య్యన విడనాడి యెంతయును ♦ హర్షము నొంది గజేంద్రవైరిని
స్తవనములు సేయుచున్ బ్రకట♦బాహుబలు న్నుతియించి రాతనిన్. ౧ 2155

చ. అనియిటు లాముహోత్తు లతి♦హర్షము మీఱఁగఁ దన్ను నెన్నఁగాఁ
దనపనిఁ దీర్పఁబూని విన♦తాసుతు మాడ్కి నంబరంబునం
జనియె జవంబు మీఱఁ గపి♦సత్తముఁ; డివ్విధి నంబురాశియో
జనశతమింపు మించుగ ని♦సర్గవశక్తిని దాఁటి యవ్వలన్. ౧౯౧ 165

తే. అలరు దరిఁ జేరె ననిచెప్ప ♦ ననువుపడదు
నట్లుగా దానిచెంతకు ♦ నరిగి నాల్గు
దెసలఁ జూచుచు నచ్చటి♦దివ్యవృక్ష
పంక్తిఁ గాంచెను; బవనుని♦పట్టి వేడ్క. ౧౯౨ 166

చ. జలనిధితీరమందుఁ దన♦సత్వము పొంగఁగ వ్రాలుచుండి య
బ్బలుమగఁ డంతఁ బెక్కుతరు♦వారముఁ గ్రాలఁగనొప్పు ద్వీపమున్
మలయనగంబునందుఁ దగు ♦ కుంజతరోపవనంబులన్ ముదం
బలరఁ గపీశ్వరుండు గనె; ♦ నంతట నంబునిధిన్ గభీరమున్. ౧౯౩ 167

సీ. సాగరతటమున ♦ జలమయభూములు, వానియంకలితరు♦వ్రజము, జలధి
పత్నులౌనదులను ♦ బాగుగఁ జూచుచు నతఁడు మహామేఘు♦మట్టులొప్పి
యాకాశమార్గంబు ♦ నడ్డగించెడు తనకాయంబుఁ గని సుసూ♦క్ష్మమతియాటఁ
దలపోసె నివ్విధిఁ; ♦ దనువృద్ధిని మదీయజవమును గనుచు రా♦క్షసులు నంత

తే. సంబున న్ననుఁ దెలియఁ గాం♦చఁగనకుందు
రౌర్కొ యనియిట్లు తలపోసి ♦ యురుతరమగు
తనువుఁ జిన్నదిగాఁ జేసి♦కొనుచు మోహ
మును ద్యజించిన జ్ఞానిరీ♦తిని జెలంగి. ౧౯౪ 168

క. తనతొంటిరూపమును దా, ల్చెను; నివ్విధిఁ దనువునతఁడు ♦ చిన్నదిగానే
యొనరిచి త్రివిక్రమాకృతిఁ, గొని పాదత్రయము నునిచి ♦ కుతుకంబలరన్.

క. బలిపౌరుషము నడంచుచుఁ, జెలఁగినవామనత నొంది ♦ చిత్రగతుల మిం
చులలితజలజాక్షునివలె, వెలసెను; నిట్లతఁ డనేక♦విధముల మిగులన్. ౧౯౫

క. ఏయేపనులకుఁ దగినటు, లాయారుచిరాకృతులను ♦ నందుచు రిపులం
బాయనడఁ జేసి జలవిభు, నాయవ్వలితటము చేరి ♦ యాత్మాకృతినిన్. ౧౯౬

క. కనుఁగొని జరగందగునా, పనులను లోలోన లెన్సఁ ♦ బరికించి యతం
డు నిజాకృతిఁ దాల్చెను; నిటు, లనిలజుఁ డురుభూధ్రశిఖర♦మట్లుపొలయుచున్.

సీ. ఆకాశమునసనుండి ♦ యవనిపై వ్రేలాడునట్లుండి, లంబాహ్వ♦యమునఁ బరఁగు
నద్రియందు నమృద్ధ♦మై విచిత్రములగు శిఖరముల్ వెలయంగఁ ♦ జెలఁగి కేత
కోద్దాలనాళికే♦రోర్వీరుహంబులఁ, బోలుపారుకూటముం ♦ గలగుతనువు
తో వ్రాలె; నిట్లు పా♦థోనిధితీరంబు నొంది యందత్యున్న♦తోగ్రశిఖరి

నవియుఁ బ్రఖ్యాతి నందిన♦యవియు ఫలద
ములును నగులక్షణంబులు ♦ చెలఁగె మదిని. ౨౦ 1182

ఇరువదియెనిమిదవ సర్గము సంపూర్ణము.

---

## ౨౯ - వ సర్గము.

### సీతకు శుభశకునములు తోఁచుట.

సీ. *ఇట్లు చింతలఁగుంది♦యెంతయుఁ బొగులుచు,నియమవ్రతంబుల♦నిలిచియుంట
నే నిందఁబొందక ♦ యెసఁగుచు, విగతహర్షంబున నున్నట్టి♦జాడఁ గానఁ
బడుచు, సంతతమును ♦ బరిదీనచిత్తయై వర్తించుచున్నయా♦వారిజాక్షి
సంపదగలయట్టి♦జను నుపజీవిను లాశ్రయించెడురీతి ♦ నమలమంగ
ఆ. ళాభిసూచకమ్ము ♦ లగుశకునంబులు, పొందె; శుభముగాఁగఁ ♦ బొలిచి, కుటిల
పక్ష్మకేశరాజి ♦ పరఁగంగఁ గృష్ణవి,శాలశుక్లమగుచు ♦ సరసమగుచు. ౧౪

క. కనఁబడుతరుణీవామన,యన మప్పుడు మీనచలిత ♦ మగుపద్మమురీ
తిని దామ్రమగుచు నదరెను;, గనసుందరమగుచు బలము♦గ్రాలఁగఁ బెడఁగై.

ఆ. వృత్తమగుచు వెలసి ♦ విమలకృష్ణాగరు, చందనార్ద్రమగుచు ♦ నరసరామ
చారుహస్తయుగళ♦సంశ్లేషణమ్ముల, వఱలుచున్నసీత ♦ వామభుజము. ౨౪

క. అరుదుగ వడఁకెను; నితరే,తరమును జక్కంగ నమరి ♦ తగునూరువులన్
గరివరకరసామ్యంబై, పరఁగెడువామోరు వట్టె ♦ వడఁకుచు నచటన్. ౩౪

క. మునుముందె రాముఁ డున్నాఁ, డని తెలుపంబోచ్చె; నంత♦నమలనయనముల్
తనరారి శిఖరములవలెఁ, గనఁబడు పలువరుస వెలయఁ♦గాఁ దను వమరన్.

క. పరఁగెడుభూపుత్త్రికళే,బరమున శుభరీతి నొప్పి ♦ బంగరుచాయన్
సురుచిరమై సుంతరజగ, పరిమిళితంబైన వలువ ♦ భావుక మలరన్. ౪ 1188

ఆ. ఇంచుకంతజాఱె; ♦ నిట్టులానుభవు
ఫలము నీయఁజాలి ♦ పరఁగునీశు
భకరశకునములను ♦ బహుళాన్యశకునంబు
లను దగంగఁ గాంచి ♦ మనసునందు. ౪౪ 1189

క. తనప్రియుఁడు వచ్చుననువా, ర్తను విన నానంచు బోధి♦తయగుచుఁ బెనుగా
లిని నెండను దగ శుష్కిం,చినయంకుర మట్టె వాన♦చినుకులు పడఁగన్. ౬

ఆ. పైకి లేచినట్లు ♦ పరమహర్షమునొందెఁ;, బక్వబింబఫలము♦వలెఁ జెలంగు

---

* ఈసర్గాదియందున్న "తథాగతామ్" అనుశ్లోకమునకు గోవిందరాజులు "సర్వం యథావత్సాక్షాత్కృతవతో మునేరపి" ఇత్యాదివ్యాఖ్యవ్రాయుచు సీతయందు మహిమ నారోపించి మహేశ్వరతీర్థులవారిభావమును బలపఱచిరి.

చక్కఁదనము, మానిసామాన్యవేషము, వెట్లో యట్లె రామునింతిపీవె.

చ. మనమున నెన్ననిశ్చయము మానిని సందియ మేమిలేదు; నా
విని రఘురామకీర్తనము వీనులకింపుగ తిన్న దాట హ
ర్షనిరతచిత్తయై విటపిశాఖలక్రిందఁ జెలంగునాంజనే
యుని గని యిట్లుపల్కె; విను మోకపిసత్తమ! నేను భూస్థలిన్. ౧౮౪ 1279

క. ధరణీపతిముఖ్యుండై, పరఁగుచు విదితాత్ముఁడగుచు భాసిలుచున్ భా
సురకీర్తిమెఱయు దశరథ, ధరణీంద్రునికోడలను, బ్రతాపవిభూతిన్. ౧౮౫

క. అరిజనులసైన్యమును ని,ర్భరతాపము నంతఁజేసి భవ్యాత్ముండౌ
నిరుపమకీర్తికి జనకున, కురుశౌర్యా! తనయనగుచు నొప్పెదుదానన్. ౧౮౬

ఆ. పేరుసీతయనుచుఁ బిలుతు, రామతిమంతుఁ
డైనరాముపత్ని నగుదు నేను;
పెండ్లియైనపిదపఁ బ్రియమున దశరథు
నింట ద్వాదశసమ లేనుమిగుల. ౧౮౭ 1282

క. మనుజాళిలభోగంబుల, ననిశము పొందుచును గామితార్థములెల్లం
గనుచుంటి నవలివత్సరమున దశరథుఁ డవ్వసిష్ఠమునిసంయుతుఁడై. ౧౮౮

తే. రామునిక్ష్వాకువంశహర్షదునిఁ బట్ట
భద్రుఁ జేయంగఁబూనె; నాపరమయత్న
మునకుఁ దగినట్టివస్తువుల్ మొనసి కూర్చు
చుండఁ గైకేయి పతిఁగాంచి యొప్పవప్పి. ౧౮౯ 1284

క. పలికెనిటు; రామభద్రున, కలరఁగఁ బట్టాభిషేకమగునేని యిఁకన్
జలములఁ ద్రాగను, దిన, భు,క్తుల [1]నీయభిషేకమేయగును ననుఁజంపన్.

క. మును నాకు వరములిచ్చితి, వనిచెప్పితివిగద ప్రీతి యలరఁగ నమ్మా
టను వ్యర్థపఱుపఁ దగదే, వనికేగునుగాక రామభద్రుఁడు త్వరఁగన్.

చ. అనవిని రాజు కైకకును నాదృతి మున్ను వరంబు లిచ్చుటన్
మనమున నెంచి సత్యమును మాననివాఁడగుటన్ రఘూత్తమున్
వనమున కంపుమన్న ప్రియభామిని క్రూరతరాప్రియోక్తినిన్
విని మది నేమితోఁపమికి విహ్వలతం గనుచుండె నార్తుఁడై. ౧౯౨ 1287

సీ. అంతట వృద్ధుఁడౌ నవనిపాలుఁడు సత్యధర్మంబుల నెపుడు తప్పకుండ
జరపువాఁడౌట యశస్సునఁ బొదలెడు [2]నగ్రపుత్రునిరాము నార్తుఁడగుచు
నేడ్చుచు మును పట్టికిచ్చెద నేనన్నరాజ్యము నాకు మరలనొసంగు
మనుచు యాచించె; శ్రీమలరు రాముఁడు తనయభిషేకమునకంటె నతిశయప్రీ

1 ఏష మే జీవితస్యాంతో రామో యద్యభిషిచ్యతే-అనిమూ. 2 జ్యేష్ఠం యశస్వినం పుత్రం రుద న్రాజ్య మయాచత-అనిమూ.

దామారుతి మేఘమువలె, భీమం బగునాదమహేంద్ర♦పృథ్వీధరముౕ. ౧౪

క. కని సంతోషంబున నా,ర్చెను; నీగతిభూరిరవము ♦ చెలఁగ నఱచుచుౕ
ధ్వని దాని దిశల నించెను;, వనచరపంచాస్యుఁ డంత♦వఱలుచుఁ జెంతౕ. ౧౫

క. తనమిత్రు లుండ వారలఁ, గనఁగాఁ జనె వార్తఁ దెల్పు♦కౌతుకమున; నం
త నతండు సింహనాదం, బొనరిచి వాలమును ద్రిప్పె ♦ నురువేగమునౕ.

క. గరుడుఁడు తిరిగెడున ట్యం,బరమున నార్వంగ నార♦వంబున కట భా
స్కరమండలంబుతో నం,బరమెల్లను బగులునట్టి♦వడువున నుండెౕ. ౧౬

క. వననిధ్యుత్తరతీరం,బునఁ బావనిఁ జూచుకోర్కె ♦ పొంచలుచునుండౕ
మునుపున్నమహాబలులౌ, వనచరశూరు లొగిఁ దద్ర♦నంబును మరుతౕ. ౧౭

క. అనిలప్రేరితఘనగ,ర్జనమున కుద్దియగుదాని ♦ సాంద్రామోదం
బును దెల్పుదాని మఱి యూ,తనియూరుజవంబు వినిరి ♦ తత్సమయమునౕ.

క. ఏవార్త వింటుమో యని, యావనచరు లెల్ల దీను♦లై యుండుటచే
నావాయుతనయునినదము, లావారిదరవముఁబోలి ♦ యులర విని రటౕ. ౨౦

క. వనచరులంతఱు నార్చెదు, హనుమద్గళరవమునట్టు ♦ యాలించి సఖుౕ
గనఁగోరి సంభ్రమంబులఁ, గనుచుండిరి హనుమరాకఁ ♦ గడు శుభదంబుౕ.

క. హరివరుఁడు జాంబవంతుఁడు, పరమముదం బార నచటి♦ప్లవగోత్తములౕ
ద్వరఁ బిల్చి యిట్టులనియెను;, హరివరులారా! సమీరు♦నాత్మజుఁ డందుౕ.

తే. సర్వవిధములఁ గార్యంబు ♦ సఫలమైన
దానిగాఁ జేసికొని తాను ♦ తరలివచ్చు
చున్నవాఁ డింతుకైన నిం ♦ దుండఁబోదు
సంశయము, కార్యసిద్ధి ని♦ష్పన్నమైన. ౨౩ 2214

క. ఇతనిగళస్వన మిపుడీ, వితమున నుండంగఁ గలదె; ♦ విదితముగా దే
కృతకృత్యుఁడౌట దీనౕ, గతసంశయులమగు టిపుడు ♦ కర్తవ్య మగుౕ.

క. [1]వనచరులంత మహాత్ముని, ఘనబాహూరుయుగ వేగ♦గాఢరవములౕ
గని విని సంతసమున నొ,య్యన గంతులు వేయ సాగి♦రందందు వడిౕ. ౨౪

క. [2]వనచరు లతిసంతోషం,బున వృక్షమునుండి వృక్ష♦ముదకుౕ శిఖరం
బుననుండి శిఖరముదకుౕ, ఘనగతిచే నెగిరి యొక్కటి♦గాఁ జేరి రొగిౕ. ౨౫

చ. [3]హనుమను జూడఁగోరి యిటు ♦ లాకపులెల్లరు భూరుహాగ్రముల్
గొని యటఁ గూరుచుండి యొక♦కొంతపథంబుననుండివచ్చుమి
త్రనికరముం గరంబు పడి ♦ రమ్మనిపిల్వఁగ వస్త్రముల్ కరం

1 తస్య బాహూరువేగం చ నినాదం చ మహాత్మనః-అనిమూ. 2 తే నగాగ్రాన్నగాగ్రాణి శిఖరాచ్ఛిఖరాణి చ-అనిమూ. 3 వాసాంసి చ ప్రశాఖాశ్చ సమావిధ్యంత వానరాః-అనిమూ. సమావిధ్యంత, గుర్తుభ్రాంతియగుౕ-అని వ్యాఖ్య.

క. కని యాచూడారత్నం,బును సీత యొసంగినట్టి ♦ పొందగుగుఱుతుగ
గనఁబఱచి యిచ్చి సీతో, క్తినిచయ మెఱిఁగించె నామె ♦ తెలిపినరీతిగ. ౨౭౹

అఱువదియైదవ సర్గము సంపూర్ణము.

---

## ౬౬ - వ సర్గము.

రాముఁడు చూడామణిం గాంచి సీతవృత్తాంత మంతయు వినఁగోరుట.

క. అంతట దశరథనందనుఁ, డెంతయు వేగమున నాతఁ ♦ డిచ్చినసీతా
కాంతయొసంగినరత్నము, వింతగఁ గని యెదను జేర్చి ♦ వివిధవిధములగ. ౧

క. అనుజునితోఁ బలవించెను;, నినకులరత్నంబు తనకు ♦ నిష్టంబగునా
జనకజమణివర్యంబును, గని వగలం గుంది యశ్రు ♦ కణపూర్ణాక్షుల్. ౧౹ 2572

ఆ. వెలయుచుండ నిట్లు ♦ పలికె సుగ్రీవుతో;
దూడయందుఁ బ్రేమ ♦ తోఁ జెలంగు
నావు చేఁపునట్టు ♦ లీవరమణిఁ గని
నంతనే ద్రవించె ♦ నాత్మ మిగుల. ౩ 2573

క. ఈమణిరత్నము సీతకు, నామామ యొసంగెఁ బెండ్లి ♦ నాఁ డద్దానిగ
భూమిజమోమునఁ గట్టిరి, శ్రీమంతంబగుచు మిగులఁ ♦ జెలఁగెగ బెడఁగై.

క. జలసంభూతం బియ్యది, పలువురు సజ్జనులు దీని ♦ బహువిధములఁ బూ
జలఁ దనివిరి జన్నము నిమ్ముల జనకుఁడుచేయఁ ద్రిదశ ♦ ముఖ్యుఁడు ప్రీతిగ. ౪౹

క. కరుణించె బుద్ధినియతిం, బరికించి; మహాత్మ! సుగుణ ♦ భద్రా! సౌమ్యా
వరమణి దీనింజూడఁగఁ, గర మరుదుగ నాదుతండ్రిఁ ♦ గనినట్లాయెగ. ౫౹

క. *జనకుని సీతాజననిని, గనిన ట్లున్నయది; దివ్య ♦ కాంతులఁ దగునీ
ఘనమణి ప్రేయసి శీర్షం,బున నలరుచు నుండుఁ గానఁ ♦ బొందుగ దీనిగ.

తే. నేను జూడఁగ నాప్రియ ♦ తాన వచ్చి
నట్టు లున్నదటంచు నా ♦ యాత్మఁ దలఁచు
వాఁడ; నని పావనింజూచి ♦ పలికె సౌమ్య
దప్పిఁగొనువానిఁ దగినయు ♦ దకముచేత. ౬౹ 2578

---

* ఆద్యా స్మృపగత స్స్వామ్య వైదేహస్య తథా విభోః-అనిమూ, ఇహ వైదేహగ్రహణం సీతాజనన్యా అ ప్యుపలక్షణమ్-అనివ్యాఖ్య.

